

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**పంట నష్టాన్ని తగ్గించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- వివరాలు 6 లో..



# తీరం దాటిన తుఫాన్

- ప్రభుత్వ అప్రమత్తతో తగ్గిన ప్రాణ, ఆస్తినష్టం
- కోస్తాంధ్ర జిల్లాల్లో ఈదురుగాలులతో భారీ వర్షాలు
- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రోడ్లు
- నీట మునిగిన పంటలు..రైతాంగానికి నష్టం
- ప్రభావిత జిల్లాల్లో ఐదుగురి మృత్యువాత
- శరవేగంగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- నేడు కూడా పలు జిల్లాలకు వర్ష సూచనలు, ఫ్లాష్ ఫ్లడ్స్

అమరావతి(చైతన్యరథం): వణికించిన అర్నబ్ తుఫాన్ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం తెల్లవారు జామున 2 నుంచి 8 గంటల సమయంలో బాపట్ల-విశాఖపట్నం మధ్య యానాంకు నైరుతిగా నరసాపురం సమీపంలో తీరం దాటింది. అర్నబ్ ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో ఈదురుగాలులతో భారీ వర్షాలు కురిశాయి. ఆయా జిల్లాల్లో ఐదుగురు మృత్యువాత పడ్డారు. చెట్లు రహదారులకు అడ్డంగా కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రహదారులు దెబ్బతిని వర్షం నీరు పారుతోంది. పంటలకు నష్టం వాటిల్లింది. కాగా తుఫాన్ బలహీన పడిందని.. ఈ రోజు రాత్రికి తీవ్ర వాయుగుండంగా మారుతుందని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో గురువారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీవర్షాలు.. మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40-50కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీవర్షాలతో ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పొంగిపోర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించింది. తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో మరోవైపు శరవేగంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బృందాలు, స్థానికంగా చెట్లు తొలగింపు వంటి పునరుద్ధరణ పనుల్లో ఉన్నారు. విద్యుత్ సిబ్బంది సరఫరాను పునరుద్ధరించే పనిలో నిమగ్నమయ్యారు.

## తుఫాన్ నష్టంపై
# కేంద్రానికి నివేదిక



- పంటలు, ఇళ్లు, రహదారులు దెబ్బతిన్నాయి
- హెూంమంత్రి అమిత్‌షాకు నష్ట తీవ్రతను వివరించాం
- సహాయక చర్యల్లో సాంకేతికతతో సత్ఫలితాలు సాధించాం
- ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించటమే లక్ష్యంగా పనిచేశాం
- రహదారులపై చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ
- అధికార యంత్రాంగం, సిబ్బంది వేగంగా స్పందించారు
- మూడురోజుల్లో ఏడు సమీక్షలతో నిరంతరం పర్యవేక్షించాం
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం
- బాధితులైన ప్రతిఒక్కరికీ నేటి నుంచే పరిహారం పంపిణీ
- సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు విశ్రయించేది లేదు
- పై నుంచి కిందిస్థాయి వరకు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు
- రెస్క్యూ, రిలీఫ్ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో కొనసాగుతాయి
- ఆర్టీజీఎస్‌లో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

2





# నష్ట అంచనాలకు కేంద్ర బృందాలను పంపండి

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు చంద్రబాబు లేఖ**



ఏపీపై అర్నబ్ తుఫాను ప్రభావంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు. తుఫాన్ కారణంగా రాష్ట్రంలో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బ తిన్నట్లు పేర్కొన్నారు. త్వరితగతిన తుఫాన్ నష్టంపై అంచనాకు కేంద్ర బృందాలను పంపాలని కోరారు.

3





# ఒకే జట్టుగా కలిసి పనిచేయాలి



- ఓట్ షేర్ పెరగాలి.. స్ట్రైక్ రేట్‌లో దూసుకెళ్లాలి
- తీవ్రవాది తరహాలో జగన్ ప్రవర్తిస్తున్నారు
- ఆయన ధ్యాసంతా ప్యాలెస్‌లు, ఆస్తులపైనే ఉంది
- కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

4

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
# నవంబరు 5కి వాయిదా

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ తేదీ మారుస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 3న నిర్వహించాల్సిన పోలింగ్ 5వ తేదీకి, ఓట్ల లెక్కింపు 5 నుంచి 7వ తేదీకి వాయిదా వేస్తూ



రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం ప్రకటన విడుదల చేసింది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ఈనెల 28 నుంచి వచ్చే నెల 1వ తేదీకి, ఓట్ల లెక్కింపు 30 నుంచి 3కు ఎన్నికల సంఘం ఇటీవల వాయిదా వేసిన విషయం తెలిసిందే. ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 3వ తేదీన పరిషత్ పోలింగ్ ఉన్నందున ఎన్నికల నిర్వహణ పరంగా తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పరిషత్ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

చైతన్యరథం

# తుఫాన్ నష్టంపై కేంద్రానికి నివేదిక

- పంటలు, ఇళ్లు, రహదారులు దెబ్బతిన్నాయి
- హోంమంత్రి అమిత్‌షాకు నష్ట తీవ్రతను వివరించాం
- సహాయక చర్యల్లో సాంకేతికతతో సత్ఫలితాలు సాధించాం
- ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించటమే లక్ష్యంగా పనిచేశాం
- రహదారులపై చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ
- అధికార యంత్రాంగం, సిబ్బంది వేగంగా స్పందించారు
- మూడురోజుల్లో ఏడు సమీక్షలతో నిరంతరం పర్యవేక్షించాం
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం
- బాధితులైన ప్రతిఒక్కరికీ నేటి నుంచే పరిహారం పంపిణీ
- సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు విశ్రయించేది లేదు
- పై నుంచి కిందిస్థాయి వరకు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు
- రెస్క్యూ, రిలీఫ్ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో కొనసాగుతాయి
- ఆర్టీజీఎస్‌లో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ ప్రభావాన్ని ముందుగానే అంచనా వేస్తూ మూడురోజుల్లో ఏడు సమీక్షలు నిర్వహించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణ,ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్ ద్వారా తుఫాను గమనాన్ని నిరంతరం పర్యవేక్షించడంతోపాటు, జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించామని చెప్పారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రభుత్వం విశ్రాంతి తీసుకోదని స్పష్టం చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తుఫాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల వరకు అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేశారని పేర్కొన్నారు.లోతట్టుప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు, షెల్టర్ క్యాంపులకు తరలించడంతోపాటు, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించామని చెప్పారు. రెస్క్యూ, రిలీఫ్ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని సీఎం తెలిపారు. పంట నష్టాన్ని మినహాయించి, ఇతర నష్టాలకు సంబంధించి అర్హులైన బాధితులకు గురువారం నుంచే ఆర్థిక సాయం అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ అంశంపై గురువారం వర్చువల్ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తుఫాన్‌వల్ల జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఫోన్‌లో మాట్లాడి తుఫాను తీవ్రత, రాష్ట్రంపై దాని ప్రభావాన్ని వివరించినట్లు చెప్పారు. కొబ్బరి, ఇతర ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని, సమగ్ర నష్ట నివేదికను కూడా త్వరలోనే కేంద్రానికి పంపిస్తామని వెల్లడించారు.



## సాంకేతికతతో కచ్చితమైన అంచనాలు

తుఫాన్ ప్రభావంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, పలు ప్రాంతాల్లో ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోయినట్లు తెలిపారు. కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగతా జిల్లాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోనూ ఎల్లుండి సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని వెల్లడించారు. రాష్ట్ర రహదారులు, రహదారులపై రాకపోకలను బుధవారం రాత్రికే పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఆహారం, ఔషధాలు అందించేందుకు డ్రోన్లను కూడా సిద్ధం చేశామని వివరించారు. గతంలో తుఫాను హెచ్చరికలు వచ్చినప్పుడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సి వచ్చేదని సీఎం గుర్తుచేశారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో తుఫాను ప్రభావం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందో ముందుగానే గుర్తించి అక్కడే అధికార యంత్రాంగాన్ని మోహరిస్తున్నామని వివరించారు. ప్రిడిక్షన్, యాక్యురెసీ, క్షేత్రస్థాయిలో అప్రమత్తత అనే విధానాలతో విపత్తును ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఐఎండీ సమాచారం, ఉపగ్రహ ఛాయాచిత్రాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ తుఫాన్ గమనాన్ని అంచనా వేశామని చెప్పారు. సముద్రంలో నెలకొన్న వివిధ వాతావరణ పరిస్థితుల కారణంగా తుఫాన్ ఏపీ తీరంపై సుమారు 10 గంటల పాటు నిలిచిపోయిందని, తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 150 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వెల్లడించారు. సుమారు 30 వేల మంది క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్‌ల ద్వారా నిరంతరం సమన్వయం చేసుకున్నామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

తుఫాన్ ప్రభావంతో విశాఖపట్నంలో విద్యుత్‌పై చెట్టు కూలిన ఘటనలో ఇద్దరు, అనకాపల్లిలో ఒకరు, కోనసీమలో ఒకరు, భీమ వరంలో మరొకరు ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అంది స్తామని ప్రకటించారు. తుఫాన్ కారణంగా ఇళ్లు, పంటలు, దుకా ణాలు, ఇతర ఆస్తులు నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

## మత్స్యకారులకు, చేపల చెరువులకు సాయం

చేనేత వర్గాలకు రూ.25 వేలు, దెబ్బతిన్న వలల మరమ్మతులకు రూ.5వేలు, కొత్త వలల కొనుగోలుకు రూ.10వేలు, వలలతో సహా పూర్తిగా దెబ్బతిన్న మోటారు లేని పడవలకు రూ.27 వేలు, వలలతో సహా పూర్తిగా దెబ్బతిన్న ఫిషింగ్ బోట్లకు రూ.25 వేలు, చేపల చెరువుల పునరుద్ధరణకు రూ.17 వేలు, దెబ్బతిన్న షెడ్లకు రూ.25 వేలు అందజేస్తామని తెలిపారు. ఆవు మృతిచెందితే రూ.50 వేలు, గేదె మృతికి రూ.40 వేలు, దూడ మృతికి రూ.25 వేలు, గొర్రె, మేక మృతికి రూ.7,500, కోళ్లు మృతిచెందితే ఒక్కోదానికి రూ.100 చొప్పున పరిహారం, కోళ్లకు సంబంధించి ఒక్కో లబ్ధిదారుకు గరిష్ఠంగా రూ.10 వేల సాయం అందజేయనున్నారు. అలాగే దెబ్బతిన్న క్యాటరింగ్ షెడ్లకు రూ.5వేలు, బ్యాటరీ షెడ్ల నష్టానికి రూ.500 అందజేస్తామని చెప్పారు. పలు పంటలకు నష్టం ఆధారంగా హెక్టారుకు రూ.15వేల నుంచి రూ.25వేల వరకు పరిహారం అందజేయనున్నట్లు వివరించారు. అరటి, పసుపు, యామ్ వంటి పంటలకు హెక్టారుకు రూ.35వేల సాయం, తమలపాకుల తోటలకు హెక్టారుకు రూ.75వేలు, మిరప,బొప్పాయి, టమాటా, ఉల్లి పంటలకు హెక్టారుకు రూ.25వేల నుంచి రూ.35 వేలు, మామిడి, నిమ్మ, దానిమ్మ, సపోటా, జీడిమామిడి తోటలకు హెక్టారుకు రూ.35 వేలు, కాఫీ, డ్రాగన్ ఫ్రూట్ తోటలకు హెక్టారుకు రూ.35వేలు, కూరగాయలు, పుచ్చకాయలు, నర్సరీలకు హెక్టారుకు రూ.25 వేల పరిహారం, టపియోకా పంటకు హెక్టారుకు రూ.10వేలు, ఆయిల్ పామ్, కొబ్బరి చెట్ల నష్టానికి ఒక్కో చెట్టుకు రూ.15 వేలు పరిహారం అందజేయనున్నారు. పంటలు, వృత్తులు, ఆస్తు ల నష్టాలకు పరిహారం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరిహారం పంపిణీలో పారదర్శకత పాటించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ముంపు ప్రాంతాల్లో వారికి సాయం

ముంపు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరిన బాధితులకు 25 కిలోల బియ్యం అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చేనేత కార్మికులు, మత్స్యకారులకు 50కిలోల బియ్యంతోపాటు కిలో చొప్పున ఉల్లి, వంటనూనె, కందిపప్పు అందిస్తామని ప్రకటిం చారు. షెల్టర్ క్యాంపుల్లో ఆశ్రయం పొందిన వారికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఉద్యాన పంటలకు సంబంధించి అరటి పంటకు హెక్టారుకు రూ.35,000, టమాటాకు రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. పత్తి, చెరకు తదితర పంటలకు హెక్టారుకు రూ.25,000 చొప్పున సాయం అందించే అంశాన్ని వెల్లడించారు. ఇతర పంటలకు నష్టం కేటగి రీల వారీగా పరిహారం అందిస్తామని చెప్పారు. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని ఎన్యుమరేషన్ ద్వారా అంచనా వేసి రైతులను ఆదుకుంటామని తెలిపారు.

### ప్రభావిత ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన

అర్నబ్ తుఫాను కారణంగా రాష్ట్రంలో వర్షపాతం పెరిగిం దని సీఎం తెలిపారు. రాష్ట్ర సగటు లోటు వర్షపాతం 39 శాతం నుంచి 27 శాతానికి తగ్గిందని చెప్పారు. విశాఖపట్నంలో 21 సెంటీమీటర్లు, విజయనగరంలో 18 సెంటీమీటర్లు, శ్రీకాకుళం జిల్లాలో 14 సెంటీమీటర్లు, కృష్ణా జిల్లాలో 9 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైందని వివరించారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని పేర్కొ న్నారు. వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకునేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేశామని, ఏ చెరువును నింపాలి, ఏ రిజర్వాయర్‌లోకి నీటిని మళ్లించాలన్న అంశాలపై కార్యా చరణ రూపొందించామని తెలిపారు. ముందస్తు చర్యలు, కాలువల్లో అడ్డంకులను తొలగించడంవల్ల రాష్ట్రవ్యాప్తంగా ఒక్క చెరువుకు కూడా గండి పడలేదని చెప్పారు. శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లో మరి కొంత వర్షం కురిసే అవకాశం ఉన్నందున అక్కడి ప్రజలను అప్రమత్తం చేశామని వెల్లడించారు. గత మూడు రోజులుగా నిరంతరం పనిచేసిన అధికారులు, జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. తాను,అధికారులు, సిబ్బంది రాత్రంతా నిద్ర లేకుండా ప్రజలకు సేవలందించామని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను పాటిస్తూ ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించారని పేర్కొన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యలను కొనసాగించాలని సూచించారు. గురువారం స్వయంగా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని పరిశీలిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. బాధితులకు వేగంగా సహాయం అందించి, ప్రజల్లో భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# తుఫాన్ నష్టంపై సమగ్ర అంచనా వేయండి

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- 32 వేల మంది అధికారులతో టెలికాన్ఫరెన్స్
- సహాయక చర్యల వేగవంతానికి సూచనలు
- ప్రాణ, ఆస్తి నష్టం నివారణకు చర్యలు
- బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్యసేవలు



అమరావతి(చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసా యం, ఉద్యానవన శాఖలతో పాటు వివిధ విభాగాలు అర్నబ్ తుఫా న్ నష్టం అంచనాలపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. పశుసంపదకు జరిగిన నష్టం, ఇళ్లు కూలిపోవడం, నీట మున గడం వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. విద్యుత్, రహదారుల వ్యవస్థలకు జరిగిన నష్టాన్ని, చెరువులకు గండ్లు పడిన అంశాలను క్షేత్రస్థాయి నుంచి సేకరించాలని మార్గనిర్దేశం చేశారు. అర్నబ్ తుఫాన్‌పై సచివాలయంలోని ఆర్టీజీ ఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫాన్ సహాయక చర్యలు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, రహదారులపై కూలిన చెట్ల తొలగింపుపై అధికారులతో సమీక్షించారు. తుఫాన్ గమనం, క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. కూలిన చెట్ల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మనమిత్ర యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేసి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కోనసీమలో సుమారు 33వేల కొబ్బరి చెట్లు పడిపోయినట్లుగా అధికారులు తెలిపారు. కోనసీమ జిల్లాలో సుమారు 10 వేల చెట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 4వేల చెట్లు కూలిపోయినట్లుగా వివరించారు. జాతీయ రహదారి-16పై కూలిన చెట్లను వెంటనే తొలగించినట్లు వెల్లడించారు.

**విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలి**

వివిధ ప్రాంతాల్లో కూలిన చెట్ల తొలగింపు పనులను గురువారం మధ్యాహ్నం 3 గంటల్లోగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు మినహా మిగిలిన తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. తుఫాన్ సహాయక చర్యలు, విద్యుత్ సరఫరాపున రుద్ధరణ పనుల కోసం ఏపీసీపీడీసీఎల్ నుంచి కూడా సిబ్బందిని పంపాలని ఆదేశించారు.పశ్చిమ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించి సాయంత్రానికి అన్ని జిల్లాల్లో రహదారులను పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని సూచించారు.

**నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలి**

రాష్ట్రంలోని రిజర్వాయర్లలోకి వస్తున్న నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని ఆదేశించారు. 'సీసీటీవీ కెమెరాల ద్వారా పరిస్థితులను పర్యవేక్షించడంతోపాటు వరద నీటి నిర్వహణపై దృష్టి సారించాలి. విద్యుత్ సరఫరా, తాగునీరు, రాకపోకలకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి. గత పదేళ్లలో ఏపీని 26తుఫాన్‌లు తాకాయి. గతంలో సంభవించిన దివిసీమ ఉప్పెనలో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. దివిసీమ ఉప్పెన, హుద్ హుద్, తిత్లీ తుఫాన్‌ల సమయంలో పెనుగాలులు బీభత్సం సృష్టించాయి. వరదల సమయంలో అప్పటి ప్రభుత్వ వైఖరి కారణంగా వ్యవస్థలు విఫల మయ్యాయి. బుడమేరు వరదలు వచ్చినప్పుడు విజయవాడలోనే ఉండి వ్యవస్థను గాడిలో పెట్టగలిగాం. ప్రస్తుతం అర్నబ్ తుఫాన్‌లో గంటకు 145 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. రాష్ట్రాన్ని తాకిన ప్రతి తుఫాన్ నుంచి ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొనే పాఠాలను నేర్చుకుంటున్నామని తెలిపారు.

**ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించ గలుగుతున్నాం**

టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం ద్వారా ప్రాణ,ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించగలుగుతున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నిస్థాయిల్లో అధికారులు ఒకేవిధమైన ఆలోచనతో పనిచేస్తూ అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించి నిర్ణయాలు తీసుకోవాలి. అర్నబ్ తుఫాన్ ప్రభావం నుంచి ప్రజలను కాపాడేందుకు,వారుఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా తక్షణ నిర్ణయాలు తీసుకుని, వాటిని సమర్థంగా అమలుచేయాలి. గత రాత్రి నుంచి ఇప్పటివరకు నాలుగుసార్లు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలు నిర్వహించి తుఫాన్ పరిస్థితులు, సహాయక చర్యలను సమీక్షిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.





## నష్ట అంచనాలకు కేంద్ర బృందాలను పంపండి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు చంద్రబాబు లేఖ



అమరావతి(చైతన్యరథం): ఏపీపై అర్నబ్ తుఫాను ప్రభావంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖరాశారు. తుఫాన్ తీవ్రత కారణంగా రాష్ట్రంలో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నా రు. త్వరితగతిన తుఫాను నష్టంపై అంచ నాకు కేంద్ర బృందాలను పంపాలని కోరారు. తుఫాన్ సహాయక చర్యల్లో 14 జిల్లాల్లో 16 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 28 వేల మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల కారణంగా ఇప్పటివరకు ప్రాణనష్టం నమోదు కాలేదని చెప్పారు. ప్రాథమిక అంచనా ప్రకారం 180ఇళ్లు దెబ్బతిన్నా యని, రహదారులపై 220కి పైగా చెట్లు కూలిపోయాయని తెలిపారు. తీర ప్రాంతాల్లో చాలా చోట్ల రహదారులు ధ్వంసం అయ్యాయని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని వివరించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు కూడా యుద్ధప్రాతి పదికన చేపట్టినట్టు చెప్పారు.

**70,900 హెక్టార్లలో వరి పంటకు నష్టం**

భారీ వర్షాల కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 70,900 హెక్టార్లలో వరి పంటకు నీట మునిగినట్టు లేఖలో పేర్కొన్నారు. ప్రాథమిక సమాచా రం మేరకు ఇప్పటివరకూ 10,450 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటి ల్లిందని వివరించారు.కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, కృష్ణా జిల్లాల్లో తుపాను ప్రభావం అధికం గా ఉందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా కంట్రోల్ రూమ్‌లు, రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ కేంద్రం నిరంతరం పనిచేస్తున్నాయని వివరించారు. ప్రజలకు సహాయ చర్యలు, విద్యుత్, తాగునీటి పునరుద్ధరణపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని తెలిపారు. తుఫాన్ నష్టంపై సమగ్ర అంచనా అనంతరం కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఇతర కేంద్ర సంస్థల సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. నష్టాన్ని అంచనా వేసేందుకు వీలైనంత త్వరగా కేంద్ర బృందాన్ని పంపాలని కోరారు.

## ప్రతి క్షణం ప్రజల కోసమే... నిరంతరం సమీక్షలు



అమరావతి(చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ వేళ సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ సూచనలు చేస్తున్నారు. ఒక భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు అయినా ప్రజల భద్రత కోసం విరామం లేకుండా పనిచేస్తున్నారు. తుఫాను సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రకృతి ప్రకోపం సమయంలో ప్రజల్లో భయాందోళనలు సహజం. అలాంటి వేళ వారికి భరోసా కల్పించడం, ప్రాణాలను కాపాడటం, జనజీవనం సాధారణ స్థితికి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితిని పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతూ తుఫాన్ సహాయక చర్యలను వేగవంతం చేశారు. మరోవైపు మంత్రులు క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తుండగా అధికారులు, అత్యవసర సేవల సిబ్బంది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. రహదారులపై కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధ రణ, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజల భద్రతే లక్ష్యంగా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోంది. భారీ వర్షాలు, ఈదురుగాలుల మధ్య కూడా అధికారులు, పోలీసులు, విద్యుత్ సిబ్బంది, అత్యవసర సహాయక బృందాలు విధుల్లో ఉన్నారు. ప్రజల రక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రతిఒక్కరి సేవలు అభినందనీయం. నాడు విశాఖలో హుద్‌హుద్‌ను ఎలా ఎదుర్కొన్నారో నేడు అలానే శ్రమించారు.

# ఒకే జట్టుగా కలిసి పనిచేయాలి

- ఓట్ షేర్ పెరగాలి.. స్ట్రైక్ రేట్‌లో దూసుకెళ్లాలి
- తీవ్రవాది తరహాలో జగన్ ప్రవర్తిస్తున్నారు
- ఆయన ధ్యాసంతా ప్యాలెస్‌లు, ఆస్తులపైనే ఉంది
- కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా 45వేల మంది కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుపరిపాలన నినాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి 2024లో ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు విశ్వసించి ఎన్డీఏకు చరిత్రాత్మక విజ యాన్ని అందించారని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగానే సుపరిపాలన అందిస్తున్నామని చెప్పారు. మూడు పార్టీల కార్యకర్తలు సార్వత్రిక ఎన్ని కల్లో ఒకే మాట-ఒకే బాట అన్నట్టుగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ఒక పార్టీలోనే అనేక ఇబ్బందులు ఉంటాయి.. ఇప్పుడు కూటమిలో మూడు పార్టీలు ఉన్నప్పుడు సమస్యలు కూడా ఉంటాయని తెలిపారు. అయితే రాష్ట్రం కోసం ఆ చిన్నచిన్న సమస్యలను అధిగమించాలని నేతలకు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా కలిసి పనిచేశారో... అదే విధంగా స్థానిక ఎన్నికల్లోనూ మూడు పార్టీలు ఒకే జట్టు అన్నట్టు ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అధినేతలంతా కూర్చొని సీట్లపై క్లారిటీ ఇచ్చామని... దానికి తగ్గట్టుగా కూటమి కార్యకర్తలు పని చేయాలని తెలిపారు. ఇప్పుడు సీట్లు రాని వారికి నామినేటెడ్ పదవులు, చైర్మన్ పదవుల ద్వారా అవకాశం కల్పిస్తా మని స్పష్టం చేశారు. ఎన్డీఏ నిర్ణయించిన అభ్యర్థులకే మద్దతు తెలిపాలని... వారి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెబల్స్, స్వతంత్రులుగా పోటీలో ఉండటానికి వీల్లేదని...ఇది కూట మి ధర్మానికి విరుద్ధమని స్పష్టం చేశారు.

### సుప్రీంకోర్టులోనూ గొడ్డలిపార్టీకి చుక్కెదురు

స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకూ వెళ్లిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఎన్నికలను వాయిదా వేయడానికి అంగీక రించలేదన్నారు. అర్నబ్ తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై గట్టిగా ఉందని.. రాష్ట్రంలోని తుఫాన్ పరిస్థితిని కేంద్రమంత్రి అమిత్ షాకు వివరించినట్లు చెప్పారు.

రెండ్రోజులుగా తుఫాన్‌పై సమీక్షిస్తూనే మరోవైపు పార్టీకి సమయం కేటాయిస్తున్నామ న్నారు. మూడు పార్టీల నేతలు చర్చించుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కేటాయింపులు జరిపామని తెలిపారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తి ఉందని..క్యాలెండర్ ప్రకారం సంక్షేమం ఇస్తున్నామన్నారు. డీఎస్సీ నిర్వహించామని.. పేదల కు ఇళ్ల పట్టాలు ఇచ్చా మని చెప్పారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించా మని, గుంతలు లేని రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.
గత ప్రభుత్వం బటన్లు నొక్కుతున్నా మంటూ అభివృద్ధి కార్యక్రమాలను పక్కన పెట్టిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు రావాలని సూచించారు.

### ఇప్పుడూ అదే స్ఫూర్తితో పనిచేయండి

ఓట్ షేర్ పెరగాలి.. స్ట్రైక్ రేట్‌లో దూసు కెళ్లాలి.. మూడుపార్టీల కార్యకర్తలు గతంలో ఎవరు అభ్యర్థి అనేది చూడకుండా ఓటు వేసి గెలిపించారని గుర్తుచేశారు. మనసు పెట్టి పని చేశారని... ఇప్పుడూ అదేస్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. గొడ్డలి పార్టీ చతికల పడిందని... బెంగళూరులో కూర్చొని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.హిట్ అండ్ రన్ మాదిరి తీవ్రవాది తరహాలో జగన్ ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధినేత ధ్యాసంతా ప్యాలెస్‌లు, ఆస్తులపైనే ఉందని వ్యాఖ్యానించారు. ఆస్తులు కూడబెట్టు కునే పనిలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చాలా బిజీగా ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అరాచకాలను, అకృత్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. వైసీపీ ఓటు బ్యాంక్ ఇప్పటికే తగ్గిపోయిందని...అదిఇంకా తగ్గుతుంద న్నారు. రాష్ట్రం బాగు కోసం మరింత తగ్గాలని తెలిపారు. 'మనం ప్రజల కోసం నిబద్ధతగా పని చేస్తున్నాం. అవతలి వారు గాలికి ఎలా తిరుగుతున్నారో అందరూ చూస్తూనే ఉన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉండాలి. కార్పొరేషన్లు, మున్సి పాలిటీలు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు అన్నీ మనమే గెలవాలి. ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కారులో ఉన్నాం... ట్రిబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. తక్కువ సమయమే ఉంది.. ఈ వారం పాటు చురుగ్గా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## ప్రగతి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలి

**సీఎస్‌లకు ప్రధాని మోదీ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): వివిధ ప్రగతి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పలు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.
ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే కనెక్టివిటీ, పీఎం ఏక్తా మాల్స్, బల్క్ డ్రగ్ పార్కుల అభివృద్ధి, పీఎం సేతు సహా ఐటీఐ ఇకో సిస్టమ్ వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఆయన ఢిల్లీ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శు లతో వీడియో సమావేశం నిర్వహించారు. వివిధ ప్రగతి ప్రాజెక్టలను సకాలంలో పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధాని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే లైను ప్రగతిపై సమీక్షిస్తూ ఈ రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వర్వితగతిన పూర్తి చేసి రైల్వే శాఖకు అప్పగించాలని సీఎస్ సాయిప్రసాద్‌ను ఆదేశించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న పీఎం ఏక్తామాల్ నిర్మాణ ప్రగతిపై మోదీ సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నవంబరు, డిసెంబరు నెలల్లో పూర్తిస్థాయిలో భూసేకరణ పూర్తి చేసి రైల్వే శాఖకు అప్పగిస్తామన్నారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, విశాఖపట్నంలో ఏక్తామాల్ ప్రగతిని ప్రధానికి వివరించారు. వీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, కార్యదర్శులు కోన శశిధర్, డాక్టర్ ఎన్.యువరాజ్, ఏపీఐఐసీ ఎండీ దినేష్‌కుమార్, సీఆర్డీఏ అదనపు కమిషనరు భార్గవ్‌తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే ప్రథమ కర్తవ్యంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): ప్రజాసేవే ప్రథమ కర్తవ్యంగా... గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కొండపి నియోజకవర్గం పరిధిలోని పొన్నలూరు, మర్రిపూడి, కొండపి మండలాలకు చెందిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీ బుధవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యా లయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏకగ్రీవంగా ఎన్నికైనసభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం మంత్రి వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో స్థానిక స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం శుభ పరిణామన్నారు.

ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజా సేవే ప్రథమ కర్తవ్యంగా.. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అధికారును సమన్వయం చేసు కుంటూ గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావా లన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కష్టపడి పని చేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనపట్ల ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారన్నారు.

## తుఫాను ప్రభావం తగ్గే వరకు యంత్రాంగమంతా

# క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి

- అర్నబ్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయండి
- పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలి
- దెబ్బతిన్న రహదారులు, విద్యుత్, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- చెరువుల గట్లు, వాగులు, వంకల్లో వరద ప్రవాహంపై నిరంతర నిఘా ఉంచాలి
- పంటలు, ఇళ్లు, ప్రభుత్వ ఆస్తుల నష్టాన్ని త్వరితగతిన అంచనా వేయాలి
- అర్నబ్ తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సమీక్ష
- కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గాలపై ప్రత్యేక ఆరా

అమరావతి (చైతన్యరథం): అర్నబ్ తీవ్ర తుఫాను తీరం దాటిన నేపథ్యంలో యంత్రాంగం మరింత అప్రమత్తతో వ్యవహరించాలని, తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులంతా క్షేత్ర స్థాయి విధుల్లోనే నిమగ్నం కావాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు తుఫాను ప్రభావం ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయా జిల్లాల్లో తాజా పరిస్థితిపై బుధవారం మధ్యాహ్నం ఆయన సమీక్షించారు.

ముఖ్యంగా తుఫాను తీరం దాటిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్వేది పరిసర ప్రాంతాలు, కాకినాడ జిల్లాలోని తీర ప్రాంతంలో పరిస్థితులు, తుఫాను తాకిడికి సంభవించిన నష్టం తదితర అంశాలపై ఆరా తీశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, సహాయక చర్యలను మరింత పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గుముఖం పట్టాక పంట నష్టం వివరాలను పారదర్శకంగా నమోదుచేయాలని దిశానిర్దేశం చేశారు. ఉప్పాడ తీర ప్రాంతంలో నిర్మించినరోడ్డు పూర్తిగా దెబ్బతిన్న అంశాన్ని ప్రస్తావించి వివరాలు తెలుసుకున్నారు. ఉప్పాడ తీరం వెంబడి ఇళ్లు ఏమైనా దెబ్బతిన్నాయా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఆస్తి నష్టం, పంట నష్టం, పునరావాస కేంద్రాల నిర్వహణ, దెబ్బతిన్న సౌకర్యాల పునరుద్ధరణ తదితర అంశాలపై యంత్రాగానికి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా అధికారులు తుఫాను పరిస్థితిని వివరిస్తూ... అర్ధరాత్రి 1.20 నుంచి యానాంకు దక్షిణంగా అర్నబ్ తుఫాను తీరందాటే ప్రక్రియ ప్రారంభమై ఉదయం వరకు కొనసాగింది. ఆ సమయంలో గంటకు 115నుంచి 125కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగాన్ని చేరుకున్నాయి' అని వివరించారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లోనూ పెనుగాలులు విధ్వంసం సృష్టించాయని, గాలులు తాకిడికి భారీ వృక్షాలు రోడ్లపై కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు కూలడం, వైర్లు తెగిపోవడం కారణంగా ఆయా జిల్లాల పరిధిలో విద్యుత్ సరఫరా దాదాపు నిలిపివేసినట్టు చెప్పారు. గుంటూరు,ఎన్టీఆర్, ఏలూరు, పోలవరంతోపాటు ఏజెన్సీ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్టు వివరించారు. గాలుల తీవ్రత తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో తక్షణం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, రోడ్లపైపడిన చెట్ల తొలగింపు తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని, తీర ప్రాంత గ్రామాల ప్రజలు పున రావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉన్నట్టు కలెక్టర్లు తెలిపారు. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయక చర్యల పర్యవేక్షణ, పునరుద్ధరణ కొనసాగుతున్నట్టు తెలిపారు.

ఒక్క తూర్పు గోదావరి జిల్లా పరిధిలోనే 93 రోడ్లు దెబ్బతిన్నాయి. దాదాపు 736 చెట్లు నేలకొరిగినట్టు సమాచారం ఉంది. యుద్ధప్రాతిపదికన వాటిని తొలగించే ప్రయత్నం చేయాలని సూచనలు చేశారు. వాగులు, వంకల్లో ప్రవాహాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.

మధ్యాహ్నానికి కాకినాడ పరిసరాల్లో ఉన్న తుఫాను ఉత్తరాంధ్ర మీదుగా కదలాడుతూ క్రమంగా బలపడుతున్నట్టు వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. తుఫాను ప్రభావం తగ్గినా భారీ వర్షాలు, బలమైన గాలులు కొనసాగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణలో లోపాలు లేకుండా చేసుకోవాలని ఆదేశించారు. గాలులు తీవ్రత పూర్తిగా తగ్గి, వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత పునరావాస కేంద్రాల నుంచి ప్రజలను ఇళ్లకు పంపాలని స్పష్టం చేశారు. నీటి నిల్వలను తక్షణం తొలగించాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో క్లోరినేషన్, బ్లీచింగ్ చల్లడం ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తక్షణం పంటనష్టంపై సమగ్ర అంచనాలు రూపొందించి, ప్రభుత్వానికి పంపాలని, రైతులకు సకాలంలో పరిహారం అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.



గ్రామీణ ప్రాంతంలో దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ ప్రక్రియ ప్రారంభించాలని... ముఖ్యంగా ఆసుపత్రులు, పునరావాస కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలన్నారు. నేలకొరిగిన విద్యుత్‌స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. మొత్తం నష్టం తాలూకు నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు.

### కాకినాడ జిల్లాలో పరిస్థితులపై...

కాకినాడ జిల్లా పరిధిలో 92 ఆవాసాలు తుఫానుకు ప్రభావితం కాగా అందులో 9,870మందికి పునరావాస శిబిరాల్లో ఆశ్రయం కల్పించినట్టు అధికారులు వివరించారు.

పిఠాపురం నియోజకవర్గంలోని మండ లాల్లో పరిస్థితులను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. బీచ్ రోడ్డు ఎంత మేర దెబ్బతింది. అలల తీవ్రత ఏ మేరకు ఉంది... మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఏలేరు ముంపు పరిస్థితిపై వివరాలు అడిగారు. ఏలేరు దిగువ ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గాల పరిధిలో శాఖల వారీగా చేపట్టిన సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

అధికారుల సూచనలు పాటిస్తూ మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. వాతావరణ శాఖ అనుమతులు వచ్చే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### ముందస్తు ప్రణాళికతో ప్రాణ నష్టాన్ని నివారించగలిగాం

రాష్ట్రవ్యాప్తంగా అందిన సమాచారం మేరకు 14 జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగా ఉందని,ఆయా జిల్లాల పరిధిలో దాదాపు 28వేల మందికి పైగా బాధి తులను పునరావాస శిబిరాలకు తరలించామని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకా రం 70వేల హెక్టార్లలో పంటలు నీట మునిగినట్టు సమాచారం ఉందనిమరో 10,500హెక్టార్లలో ఉద్యాన పంటలు, పెద్ద ఎత్తున ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని చెప్పారు. 16 ఎన్డీఆరఎఫ్, 11 ఎస్డీఆరఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్న మయ్యాయన్నారు. వీరితో పాటు దాదాపు 32వేల మంది వివిధశాఖలకు చెందిన సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముందస్తు సహా యక చర్యలు చేపట్టి ప్రాణనష్టాన్ని నివారించగలిగామ ని చెప్పారు.

# పందలపర్రులో మంత్రి దుర్గేష్ పర్యటన

- తుఫాను ధాటికి దెబ్బతిన్న వరి పంట పొలాలు, అరటి తోటల పరిశీలన
- నిడదవోలు పట్టణంలో రహదారులకు అడ్డంగా పడిన చెట్ల తొలగింపునకు తక్షణ చర్యలు

నిడదవోలు (చైతన్యరథం): అర్నాబ్ తుఫాన్ తీవ్ర ప్రభావంతో పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు రూరల్ మండలం పందలపర్రు గ్రామంలో నేలమట్టమైన వరి పంట పొలాలు, అరటి తోటలను మంత్రి కందుల దుర్గేష్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. బాధిత రైతులను కలిసి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.

సుమారు 600 ఎకరాల్లో పంట తీవ్రంగా దెబ్బతిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు అధికారుల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాను పాలవ్వడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం



చేశారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పంట నష్టం తీవ్రతను తక్షణం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతులు తమ పంట పొలాల్లోకి రాకపోకలు సాగించడానికి వీలుగా అవసరమైన చోట పుంత రోడ్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అంతకు ముందు నిడదవోలు పట్టణంలోని 15వ వార్డు రాయిపేటలో భారీ వృక్షాలు కూలిపోయాయన్న సమాచారం తెలుసుకున్న మంత్రి దుర్గేష్ తక్షణం అక్కడికి వెళ్లారు. రోడ్డుపై అడ్డంగా పడిన చెట్లను వెంటనే తొలగించి ప్రజల రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఫోనులో ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు తక్షణం ఎక్స్‌కవేటరు సాయంతో చెట్లను తొలగించి రహదారిని పునరుద్ధరించారు. ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కరించిన మంత్రి దుర్గేష్‌కు స్థానిక ప్రజలు, రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సీఎంఆరఎఫ్ ద్వారా రూ.5 లక్షల లబ్ధి పొందిన మరియమ్మ అనే మహిళ పందలపర్రు గ్రామ పర్యటనకు వచ్చిన మంత్రి దుర్గేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపింది.

చైతన్యరథం

# వైసీపీ ఖేల్ ఖతం

- జగన్‌పై ప్రజలకే కాదు వైసీపీ శ్రేణులకూ నమ్మకం లేదు
- స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో జగన్‌లో తీవ్ర అసహనం
- ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యాఖ్యలు
- వైసీపీ శ్రేణులను రెచ్చగొడుతున్న గొడ్డలి పార్టీ నాయకుడు
- 'స్థానికం'లో స్వీప్ చేయబోతున్నాం
- ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి, సంక్షేమం పరుగులు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ఖేల్ ఖతమైందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వీప్ చేయబోతున్నామని రాష్ట్ర బీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. జగన్‌ను ప్రజలే కాదు చివరికి వైసీపీ శ్రేణులు సైతం నమ్మడం లేదని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో గొడ్డలి పార్టీ తరఫున నామినేషన్లు వేయడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. వైసీపీని 11సీట్లకే పరిమితం చేసి జగన్‌కు గుణపాఠం చెప్పినా ఆయన తీరు మారడం లేదని మండిపడ్డారు. చొక్కా మడతపెడితే అంటూ ప్రజలను, అధికారులను భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు సత్తా చాటాయన్నారు. 17 మున్సిపాల్టీలను, 77 జెడ్పీటీసీలను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకున్నాయన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఏడు జెడ్పీటీసీ స్థానాలకుగాను మూడు ఏకగ్రీవంగా గెలుచుకున్నామన్నారు. అదే నియోజకవర్గంలో 65 ఎంపీటీసీ స్థానాలను 64 ఏకగ్రీవంగా సొంతం చేసుకున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో కడప జిల్లా వాసులకు ఫ్యాక్షనిస్టులు, గూండాల నుంచి విముక్తి లభించిందన్నారు. రాష్ట్రంతోపాటు కడపలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కడప సహా రాయలసీమవ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కడప, పులివెందుల్లో తాగునీటి ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి, సంక్షేమాన్ని రాష్ట్రంలో పరుగులు పెట్టిస్తామని మంత్రి సవిత తెలిపారు.



### జగన్‌పై వైసీపీ కేడర్‌కే నమ్మకం లేదు

జగన్‌ను ప్రజలే కాదు చివరికి వైసీపీ శ్రేణులు సైతం నమ్మడం లేదని మంత్రి సవిత తెలిపారు. ఆయనెంత ఒత్తిడి తీసుకొచ్చినా స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి వైసీపీ శ్రేణులు ముందుకు రావట్లేదన్నారు. దేశ రాజకీయాల్లో నాయకుడిని నమ్మని క్యాడర్ వైసీపీలో మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఖేల్ ఖతం...దుకాణం బందయ్యిందన్నారు. మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో వైసీపీ శ్రేణులు పలుచోట్ల నామినేషన్లు వేయకపోవడ వల్లే ఏకగ్రీవాలు జరిగాయన్నారు. ఇది వైసీపీకి, జగన్‌కు సిగ్గుచేటని మంత్రి సవిత అన్నారు.

### ఓటమి భయంతో జగన్‌లో అసహనం

స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో మరో ఘోర ఓటమి ఖాయం కావడంతో జగన్‌లో అసహనం పెరిగిపోయిందని మంత్రి సవిత అన్నారు. చొక్కా మడత పెడితే... అంటూ ప్రజలు, అధికారులను భయపెట్టేలా మాట్లాడుతున్నారన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనైనా పార్టీ ఉనికిని కాపాడుకోడానికి కిందా మీదా పడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఇదే మాదిరిగా సీఎంగా ఉన్నప్పుడు తలపై వెంట్రుక కూడా పీకలేరని రెచ్చగొట్టేలా మాట్లాడారన్నారు. దీంతో ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి తగిన గుణపాఠం చెప్పారన్నారు. అయినా జగన్ నైజం మారడం లేదన్నారు. గొడ్డలి పార్టీ నాయకుడి మాటలతో రెచ్చిపోతే నష్టపోయేది వారేనని మంత్రి సవిత హితవు పలికారు.

### 'స్థానికం'లో స్వీప్ చేయబోతున్నాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు స్వీప్ చేయబోతున్నాయని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పనితీరుపై ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తమవుతోందని, గ్రామాల్లో తమకు బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి సవిత చెప్పారు.

---

## పంట నష్టాన్ని తగ్గించేందుకు

# యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

- రైతులకు అండగా నిలవాలి
- పంటల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేయాలి
- వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): అర్నాబ్ తుఫాను నేపథ్యంలో పంట నష్టాన్ని సాధ్యమైనంత వరకు నివారించడంతో పాటు రైతులకు అండగా నిలిచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం ఆయన వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఉన్నతాధికారులు, జిల్లాస్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పంటల సంరక్షణ,పునరుద్ధరణ, సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయి వ్యవసాయ సహాయకుడి నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టంచేశారు.కోతకుసిద్ధంగా ఉన్న పంటలు, ఇప్పటికే కోసిన పంటలు, ధాన్యం నిల్వలు దెబ్బతినకుండా రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడాలని సూచించారు. నీటమునిగిన పంటలను కాపాడేందుకు పొలాల్లో నిలిచిన నీటిని తొలగించడం, పంటల పునరుద్ధరణకు అవసరమైనచర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

పంటనష్టాన్ని గ్రామాలవారీగా, పంటల వారీగా, రైతుల వారీగా అంచనా వేసి ప్రాథమిక నివేదికలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపించాలని, అనంతరం సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి రైతు సమస్యపై సానుకూలంగా స్పందించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నష్టపోయిన రైతుల వివరాలను త్వరితగతిన సేకరించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో సహాయం అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తుఫాను సమయంలో రైతులకు భరోసా కల్పించడమే అధికారుల ప్రథమ కర్తవ్యమని, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమిష్టిగా పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. టెలీ కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీ, ఉద్యానవన శాఖ కమిషనర్ శ్రీనివాసులుతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే 410 ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు

విజయవాడ(చైతన్యరథం): ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం నేటి నివేదికను విడుదల చేసింది. దాని ప్రకారం బుధవారం 410 ఎన్నికల కోడ్ (ఎంసీసీ 1ఏ, 1బీ) ఉల్లంఘన కేసులు నమోదయ్యాయి.

అలాగే రాష్ట్రంలో నేడు 7 ఎఫ్ఐఆర్‌లను పోలీసులు నమోదు చేశారు. 47 ఆయుధాలను అధికారు లు డిపాజిట్ చేసుకున్నారు. ఈ ఒక్కరోజే బీఎన్ఎస్ సెక్షన్లు 126, 129 కింద 846 బైండోవర్ కేసులు నమోదు అయ్యాయి. కాగా ఈ నివేదిక ప్రకారం అక్టోబరు 15 నుంచి 28 వరకు నమోదైన మొత్తం ఎఫ్ఐఆర్‌ల సంఖ్య 251గా ఉంది.

ఈ కాలవ్యవధిలోనే మొత్తం 33,505 ఎంసీసీ 1ఏ,1బీ ఉల్లంఘన కేసులు నమోద య్యాయి. ఇప్పటివరకు 107 మంది వ్యక్తులు అరెస్ట్ అయ్యారు. అలాగే 9,264 ఆయుధాలను అధికారులు డిపాజిట్ చేసుకున్నా రు. కాగా ప్రస్తుతం పనిచేస్తున్న స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌ల సంఖ్య 814గా ఉందని నివేదిక చెబుతోంది.

# బాధితులకు అండగా ఉంటాం



- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ సానా సతీష్ విస్తృత పర్యటన
- ఉదయం 6 గంటల నుంచే క్షేత్రస్థాయిలోకి
- ఓడలరేవు వద్ద దెబ్బతిన్న 200 బోట్ల పరిశీలన
- మత్స్యకారులకు సహాయం అందేలా చర్యలు

అమలాపురం (చైతన్యరథం): అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు బుధవారం ఉదయం ఆరు గంటల నుంచే విస్తృతంగా పర్యటించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం, గోపాయిలంక, గోడి, బెండమూర్లంక, ఓడలరేవు, కొమరగిరిపట్నం, నక్కా రామేశ్వరం గ్రామాలను సందర్శించి తుఫాను పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. ఓడలరేవు వద్ద తుఫాను కారణంగా దెబ్బతిన్న 200 బోట్లను ఎంపీ పరిశీలించారు. నష్టపోయిన మత్స్యకారులను పరామర్శించి, ఉపాధి, ఆస్తి నష్టం ఎదుర్కొన్న వారికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బాధితులకు అవసరమైన సహాయాన్ని తక్షణం అందించాలని ఆదేశించారు. రహదారులపై కూలిన చెట్లను స్వయంగా తొలగిస్తూ సహాయక చర్యల్లో ఎంపీ పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బాధితులకు అండగా నిలవడం, సహాయక చర్యలను వేగవంతం చేయడం, నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా చూడటంపై ఎంపీ సతీష్ ప్రత్యేక దృష్టి సారించారు.

# అర్నాబ్ తుఫానుతో రైతులకు తీవ్ర నష్టం

- రాష్ట్రంలో 2.24 లక్షల హెక్టార్లలో నీట మునిగిన, దెబ్బతిన్న పంటలు
- 14 జిల్లాల్లో సుమారు 3.45 లక్షల మంది రైతులపై ప్రభావం
- ఎన్డీఆరఎఫ్, ఎస్డీఆరఎఫ్ నిబంధనల మేరకు పెట్టుబడి రాయితీ అందించాలి
- సమగ్ర నష్ట నివేదిక అందేలోపే ముందస్తుగా కేంద్ర నిధులు విడుదల చేయాలి
- కేంద్రానికి మంత్రి అచ్చెన్నాయుడు లేఖ

అమరావతి (చైతన్యరథం): అర్నాబ్ తీవ్ర తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు బుధవారం ఆయన లేఖ రాశారు. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 2,24,489 హెక్టార్లలో పంటలు నీట మునగడం లేదా దెబ్బతినడంతో సుమారు 3.45 లక్షల మంది రైతులు ప్రభావితమైనట్లు ప్రాథమిక నివేదికల ద్వారా వెల్లడైందని తెలిపారు. పంటలు చేతికందే కీలక సమయంలో ప్రకృతి విపత్తు సంభవించడం రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. యానాంకు దక్షిణంగా ఆంధ్రప్రదేశ్-యానాం తీరాన్ని దాటిన అర్నాబ్ తుఫాను గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 150 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులకు కారణమైందని మంత్రి వివరించారు. తీరం దాటే సమయంలో తుఫాను దాదాపు స్థిరంగా కొనసాగడంతో కృష్ణా నుంచి శ్రీకాకుళం వరకు పలు తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయన్నారు. రాష్ట్రంలోని 688 మండలాలకు గాను 317 మండలాల్లో 10 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైందని, శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు విస్తరించిన 16 జిల్లాల్లోని 325 మండలాల్లో 315 మండలాలు ఈ పరిధిలో ఉన్నాయని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో సగటున 236.7 మి.మీ., విజయనగరంలో 212.1 మి.మీ., అనకాపల్లిలో 209.2 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, విశాఖ జిల్లా గోపాలపట్నంలో అత్యధికంగా 323.2 మి.మీ. వర్షం కురిసిందని పేర్కొన్నారు. గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోనూ భారీ వర్షాల కారణంగా పంటలు నీటమునిగాయని వివరించారు.

### వరి పంటకే అత్యధిక ప్రభావం.. డెల్టా రైతులకు తీవ్ర నష్టం

ప్రాథమిక అంచనాల ప్రకారం 154 మండలాల్లో 2,11,726 హెక్టార్ల వ్యవసాయ పంటలు నీటమునగడం లేదా దెబ్బతినగా, ఇందులో వరి విస్తీర్ణమే 2,09,460 హెక్టార్లు ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ పంటలకు సంబంధించి 3,18,704 మంది రైతులు, ఉద్యాన పంటలకు సంబంధించి మరో 25,914 మంది ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 76,176 హెక్టార్లు, డాక్టర్ బీఆర్ అంబేద?కర్ కోనసీమలో 44,232, కాకినాడలో 42,222, తూర్పు గోదావరిలో 29,866, కృష్ణాలో 22,339, బాపట్లలో 4,032 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు ప్రభావితమైనట్లు వివరించారు. విజయనగరంలో 1,967 హెక్టార్లు, అనకాపల్లిలో 1,624, గుంటూరులో 570, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 422, శ్రీకాకుళంలో 374, పోలవరంలో 310, ఏలూరులో 274, విశాఖపట్నంలో 81 హెక్టార్లలో పంటలు నీట మునగడం లేదా దెబ్బతిన్నట్టు వెల్లడించారు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 82 శాతం, కోనసీమలో 75 శాతం, కాకినాడలో 48 శాతం వరి విస్తీర్ణం నీట మునిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వరి గింజ దశ నుంచి కోత దశకు చేరుకున్న తరుణంలో తుఫాను సంభవించడంతో పంటలు నేలకొరగడం, ధాన్యం మొలకెత్తడం, రంగు మారడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదముందన్నారు. ఇప్పటికే కోసిన ధాన్యానికి సైతం నష్టం వాటిల్లే అవకాశముందని ఆందోళన



వ్యక్తం చేశారు.

### అరటి, కొబ్బరి, కూరగాయల పంటలకూ తీవ్ర దెబ్బ

రాష్ట్రవ్యాప్తంగా 12,763 హెక్టార్లలో ఉద్యాన పంటలు ప్రభావితమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. బలమైన గాలులకు అరటి తోటలు నేలకొరిగాయని, ముఖ్యంగా గెలలు వేసి కోతకు సిద్ధంగా ఉన్న మొక్కలు విరిగిపోవడం లేదా వేళ్లతో సహా కూలిపోవడంతో రైతులకు గణనీయమైన నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూరగాయల తోటల్లో నీరు నిలిచిపోవడం వల్ల మొక్కలు వాడిపోవడం, వేర్లు కుళ్లిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదముందని తెలిపారు. పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో కొబ్బరి తోటల్లో మట్టలు విరిగిపోవడం, పిందెలు, కాయలు రాలిపోవడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయని వివరించారు. బొప్పాయి, పూలు, తమలపాకు తోటలకు కూడా నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక సమాచారం అందిందన్నారు.

### వర్షాలు తగ్గిన వెంటనే సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన

ప్రస్తుతం అందుబాటులో ఉన్న గణాంకాలు ప్రాథమికమైనవేనని, వర్షాలు తగ్గి వరద నీరు పూర్తిగా తొలగిన తర్వాతే వాస్తవ పంట నష్టాన్ని నిర్ధారించగలమని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల అధికారులు ప్రభావిత గ్రామాల్లో సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి నష్టాన్ని అంచనా వేస్తారని తెలిపారు. ఆ వివరాలతో సమగ్ర నివేదికను కేంద్రానికి సమర్పిస్తామన్నారు. వర్షాలు, బలమైన గాలులు కొనసాగుతున్న నేపథ్యంలో నష్టం మరింత పెరిగే అవకాశముందన్నారు. తుఫాను ముప్పును ముందుగానే గుర్తించి రైతులను అప్రమత్తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంటల వారీగా 1.05 కోట్లకు పైగా ముందస్తు సూచనలు జారీ చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందిని క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేసి, పంటల సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు రైతులకు సహాయ సహకారాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో పంట నష్టాన్ని తగ్గించడం, రైతుల జీవనోపాధిని కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు.

### కేంద్రం తక్షణం స్పందించాలి... ముందస్తు నిధులు విడుదల చేయాలి

తుఫాను కారణంగా రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. జాతీయ విపత్తు ప్రతి స్పందన నిధి (ఎన్డీఆరఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన నిధి (ఎస్డీఆరఎఫ్) నిబంధనల మేరకు నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ అందించేందుకు కేంద్ర సహాయం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర నష్ట నివేదిక సమర్పణకు ముందే అత్యవసర సహాయక చర్యల కోసం ముందస్తుగా నిధులు విడుదల చేయాలని అభ్యర్థించారు. సకాలంలో ఆర్థిక సహాయం అందితే రైతుల కష్టాలను కొంతవరకు తగ్గించడంతో పాటు వారి జీవనోపాధిని పరిరక్షించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేసేందుకు వీలవుతుందని వివరించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్ రైతులకు అండగా నిలవాలని మంత్రి అచ్చెన్నాయుడు తన లేఖలో కోరారు.

# మచిలీపట్నంలో మంత్రి రవీంద్ర పర్యటన

- కూలిన చెట్లను స్వయంగా పక్కకు తొలగించిన వైనం
- తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని సూచన

మచిలీపట్నం (చైతన్యరథం): అర్నాబ్ తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలంతా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. బుధవారం ఉదయం ఆయన జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, పోలీస్, ఆరోగ్య శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు తక్షణం సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పునరావాస కేంద్రాల్లోని వారికి ఆహారం మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. మచిలీపట్నం ఏజే కాలేజీ ప్రాంతంలోని పునరావాస కేంద్రాన్ని మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా, టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. డంపింగ్ యార్డు, శారదానగర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించారు. పునరావాస కేంద్రాల్లోని వారికి ఆహారం అందించారు. వర్షం ధాటికి ఇళ్ల నుంచి బయటకు రాలేని వారికి పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, తడిగా ఉన్న విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్లపై వరద నీరు చేరడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రైనేజీల్లో పూడికలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని







సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్నారు. రోడ్లపై కూలిపోయిన చెట్లను తక్షణం తొలగించి రవాణా మార్గాలను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ స్తంభాలు కూలిపోయిన చోట వీలైనంత త్వరగా సహాయక చర్యలు చేపట్టి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. వర్షం నీరు రోడ్లపై ఎక్కడా నిలవకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను సూచించారు. వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద నీరు తొలగిన వెంటనే ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు. తాగునీటి చెరువుల్లో మురుగు కలవకుండా చూడాలని, తాగునీటి పైపులైన్లు ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తెల్లవారుజాము నుంచే

# క్షేత్రస్థాయిలో మంత్రి నిమ్మల పర్యటన

**ఈదురుగాలులు, భారీ వర్షంలోనూ మోటారు సైకిలుపై గ్రామాల్లో పర్యటన**

**సహాయక పనుల్లో పాల్గొని బాధితులకు భరోసా**

పాలకొల్లు (చైతన్యరథం): అర్నబ్ తుఫాను ప్రభావంతో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం తెల్లవారుజాము నుంచే పాలకొల్లు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. పాలకొల్లు పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మోటార్‌సైకిల్‌పై తిరుగుతూ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లి ప్రజలను పలకరించి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. రహదారులపై కూలిన భారీ వృక్షాలు, నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలను తొలగించే పనులను మంత్రి పర్యవేక్షించా రు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధి కారులకు సూచించారు. పలు ప్రాంతాల్లో స్వయంగా సహాయక పనుల్లో పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ఉమ్మడి జిల్లా పరిస్థితులపై ఆరా

అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రధాన రహదారులపై భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ప్రజా జీవనానికి ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో, ఉన్నతాధికారుల యంత్రాంగంతో మంత్రి రామానాయుడు ఫోన్లో మాట్లాడారు. తుఫాన్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైనచోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మిత్రులందరికీ అక్కడికి తరలించి భోజనాలు త్రాగునీరువంటి ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు.

### సహాయ పనుల్లో స్వయంగా...

పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారికి అడ్డంగా భారీ వృక్షం కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో మంత్రి నిమ్మల మున్సిపల్, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి చెట్టును తొలగించే పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. పట్నంలో పలు ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా సహాయ పనుల్లో పాల్గొన్నారు. రహదారులపై కూలిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు.

తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో



ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలని, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు అప్రమత్తత, ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ కారణంగా అదృష్టవశాత్తూ ప్రాణ నష్టం జరగలేదని మంత్రి పేర్కొన్నారు. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో కొంతమేర ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు. ప్రజలకు సాధారణ జీవనంలో ఇబ్బందులు కలగకుండా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

### పంట నష్టంపై అంచనాలు

తుఫాన్ ప్రభావంతో వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని కూడా అధికారులు తక్షణం అంచనా వేయాలని మంత్రి ఆదేశించారు. వరి, అరటి, ఇతర ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించాలని సూచించారు.



బాధిత రైతులకు నష్టం వివరాల నమోదు విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ రహదారుల పునరుద్ధరణ, ప్రజలకు అవసరమైన సహాయం అందించడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని,



ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని మంత్రి స్పష్టం చేశారు.

### లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

తుఫాను ప్రభావంతో ప్రమాదం పొంచి ఉన్న పూరిళ్లు, మట్టి ఇళ్లలో నివసించే ప్రజలను గుర్తించి, అవసరమైన చోట సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందే బాధితులకు భోజనం, తాగునీరు తదితర కనీస సదుపాయాలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

### తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట జనరేటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

### అత్యవసరమైతేనే బయటకు రావాలి

తుఫానుప్రభావం తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని మంత్రి రామానాయుడు కోరారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా సహాయక చర్యలు కొనసాగించాలని సూచించారు. తుఫాన్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,ప్రజలభద్రతకు ప్రాధాన్యమివ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

---

# సైనికుల్లా కదలండి

- **స్థానిక సంస్థల్లో కూటమి విజయానికి కృషి చేయండి**
- **మర్రిపాడు మండల నాయకులు, కార్యకర్తలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిశానిర్దేశం**
- **ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో కూటమి అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం**



ఆత్మకూరు (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సమరంలో సైనికుల్లా ముందడుగు వేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో అందరూ సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొని కూటమి అభ్యర్థుల భారీ విజయానికి శ్రమించాలని సూచించారు. బుధవారం స్థానిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్డీయే కూటమి సమాయత్త సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మర్రిపాడు మండల పరిధిలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయి ప్రచార శైలిపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎన్నికలనేవి కేవలం అభ్యర్థుల వ్యక్తిగత పోరాటం కాదని, పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త బాధ్యతగా భావించి పనిచేయాల్సిన సమష్టి కార్యాచరణ అని స్పష్టం చేశారు. గ్రామగ్రామాన ప్రజలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ప్రతి ఓటరునూ నేరుగా కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుంటూ వారి మద్దతు కూటమి అభ్యర్థులకే లభించేలా చొరవ చూపాలని కోరారు.

అనంతరం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులతో కలిసి మంత్రి రామనారాయణరెడ్డి స్వయంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వార్డుల్లో నివసించే ప్రజలను కలుసుకుంటూ కూటమికి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి వార్డులోనూ నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రచారాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మదనపల్లిని సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- కూటమి చైర్మన్ అభ్యర్థి శ్రీరామ్ చిన్నబాబు గెలుపే ధ్యేయం
- మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో రేపు భారీ రోడ్ షో



మదనపల్లి (చైతన్యరథం): మదనపల్లిని సుందర పట్టణంగా తీర్చిదిద్దడంతోపాటు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కూటమి చైర్మన్ అభ్యర్థి శ్రీరామ్ చిన్నబాబు విజయానికి మద్దతుగా మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు మదనపల్లిలో భారీ రోడ్ షో నిర్వహించనున్నారు. ఇందులో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జోనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు.

పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా మదనపల్లిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడం వంటి లక్ష్యాలతో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. సాయంత్రం 4 గంటలకు నిరుగుట్టవారిపల్లె వద్ద ప్రారంభమయ్యే రోడ్ షో క్రోమ్, ఎన్టీఆర్ సర్కిల్, సొసైటీ కాలనీ, గాంధీపురం, బెంగళూరు రోడ్డు, అనిబిసెంట్ సర్కిల్, మల్లికార్జున సర్కిల్, బెంగళూరు బస్టాండ్, అప్పారావు తోట మీదుగా నిమ్మనపల్లె సర్కిల్ వరకు కొనసాగుతుంది. కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# వీధి రౌడీలా వ్యవహరిస్తున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్

## - ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



మంగళగిరి (చైతన్యరథం): పులివెందుల పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు అత్యంత హేయంగా ఉందని, ఒక మాజీ సీఎంమాట్లాడాల్సిన భాష కాదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడిన మాటలు వీధి రౌడీ భాషను తలపించాయని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. '2019లో ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసకర పాలనతో సర్వనాశనం చేశారు. ఆ పాలన, ఆయన వాడిన భాషను చూసే 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తోకతో పాటు కుర్చీ కూడా మడతపెట్టి ఇంటికి పంపించారు. ప్రజలు పులివెందుల ఎమ్మెల్యేగా మాత్రమే పరిమితం చేసినా ఆయనలో అహం తగ్గలేదు, తీరు మారలేదు. ఇంకా అదే విద్వేషం, అదే విధ్వంసకర మాటలు మాట్లాడుతున్నారు' అని విమర్శించారు. చొక్కాలు మడిచి బజార్లోకి రండి, తిరగబడండి, రాబోయే ఎన్నికల తర్వాత జగన్ 2.0 పాలన చూపిస్తా అంటూ మాట్లాడటం ఆయన పగటి కలలకు నిదర్శనం. పూర్తిగా నైరాశ్యంలో, తీవ్ర అసహనంలో మునిగిపోయిన తమ పార్టీ కార్యకర్తలను ఏదోలా బుజ్జగించి ఉత్సాహపరచడానికే జగన్ ఈ విధమైన ప్రగల్భాలు పలుకుతున్నారు. వైఎస్సార్ కొడుకుగా ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు, మళ్లీ అవకాశం ఇస్తారని అనుకోవడం జగన్ భ్రమే. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో జగన్‌కు బాగా తెలుసు. తన కంచుకోట అనుకునే రాయలసీమలోనే కాదు, తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో కూడా పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రారంభమైన జగన్ పతనం, మొన్నటి పులివెందుల జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఉప ఎన్నికలతో సంపూర్ణమైంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పులివెందులలో కూడా ఎన్డీయే ఏకపక్ష విజయం సాధించి వైసీపీని తుడిచిపెట్టేసింది. అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీయకుండా అరాచకాలు సృష్టించిన జగన్‌కు, ఇప్పుడు ప్రజలే సరైన గుణపాఠం చెప్పారు. సొంత గడ్డపైనే ఎన్డీయే కూటమి వన్‌సైడ్ విజయం సాధిస్తుంటే, రేపు తన ఎమ్మెల్యే సీటు భవితవ్యం ఏమిటో, తన రాజకీయ ప్రస్థానం ఎటు పోతోందో జగన్ ఆలోచించుకోవాలి. అహంకారం మనుషుల పతనానికి ఎలా దారితీస్తుందో చెప్పడానికి జగన్‌మోహన్ రెడ్డే అతిపెద్ద ఉదాహరణ. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు, రౌడీ భాషను పక్కనపెట్టి వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు.

### జగన్ మేకపోతు గాంభీర్యం మానుకోవాలి.. 2029లో వైసీపీకి శాశ్వత రాజకీయ సమాధి తప్పదు

పుంగనూరు మొదలుకొని ఉమ్మడి జిల్లాల వరకు వైసీపీ పెద్దల రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రదర్శిస్తున్న మేకపోతు గాంభీర్యాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని యరపతినేని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పాలన రాష్ట్రానికి మళ్లీ రాకూడదనే పట్టుదలతో ప్రజలున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 100 శాతం స్ట్రైక్ రేట్‌తో పట్టం కట్టేందుకు ప్రజానీకం సిద్ధంగా ఉన్నారు. ఇది 2029 సార్వత్రిక ఎన్నికల విజయానికి బలమైన పునాది కాబోతోంది. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన అపార అనుభవజ్ఞుడు, స్థితప్రజ్ఞుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం నేడు ప్రగతి పథంలో శరవేగంగా పరుగులు పెడుతోంది. అమ్మ ఒడి ఇస్తానని మోసం చేసినందుకు అక్కచెల్లెమ్మలే జగన్‌ను ఇంటికి పంపించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్లు కొల్లగొట్టిన వైనం, భూ కుంభకోణాలు, లిక్కర్ స్కామ్ వంటి అవినీతి బాగోతాలు నేడు ఒక్కొక్కటిగా బట్టబయలవుతున్నాయి. వైసీపీ నాయకులతో పాటు జగన్ కూడా జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఆ తీవ్ర భయాందోళనల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఆయన మళ్లీ ఇలాంటి విధ్వంసకర భాషను వాడుతున్నారు.ఎన్డీయే కూటమి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, కోర్టులకు వెళ్లి వాటిని అడ్డుకున్న చరిత్ర జగన్‌ది. 2024 ఎన్నికల్లోనే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బడుగు, బలహీనవర్గాలు వైసీపీ అహంకారాన్ని అణచివేశాయి. భవిష్యత్తులో తిరిగి కోలుకోకుండా 2029 ఎన్నికల్లో జగన్ పార్టీని '53 గ్రేడ్ సిమెంట'తో పాతిపెట్టి రాష్ట్ర ప్రజలు శాశ్వత రాజకీయ సమాధి కట్టడం ఖాయం. ఓటమి తర్వాత సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా ఆత్మపరిశీలన చేసుకుంటుంది. కానీ జగన్ కంపెనీ మాత్రం "మేము అద్భుతంగా పాలించాం.. ప్రజలే పొరపాటు చేశారు" అంటూ ప్రజలపైనే నెపం నెట్టే అహంకార ధోరణిని ఇంకా వీడలేదు. "రప్పా రప్పా నరుకుతాం, జగన్ 2.0చూపిస్తాం" అంటూ రోడ్లపై వీధి రౌడీల్లా మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రజలు ఛీ కొడుతున్నా వారి బుద్ధి మారలేదు. 2019-24 మధ్య స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా అడ్డుకుని, భౌతిక దాడులు చేసి, చివరకు ఎన్నికల కమిషన్‌పైనే నోరుపారేసుకున్న సంస్కృతి జగన్‌ది. నేడు ఎన్డీయే ప్రభుత్వంలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, నిష్పక్షపాతంగా జరుగుతుంటే.. ఓటమి భయంతో సుప్రీంకోర్టుకు వెళ్లి అభాసుపాలయ్యారు. కోర్టు సైతం చీవాట్లు పెట్టి ఎన్నికలను ఎదుర్కోవాలని స్పష్టం చేయడంతో వైఎస్సార్‌సీపీ ముఖం చెల్లని పరిస్థితి ఏర్పడింది. గ్రౌండ్‌లో పట్టు లేక, ప్రజల మద్దతు లేక కేవలం డ్రామాలు ఆడుతున్నారని యరపతినేని తీవ్రంగా దుయ్యబట్టారు.

### జగన్‌మోహన్‌రెడ్డి మేనమామ కాదు.. కంసమామ

రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతుంటే ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రౌడీ మూకల భాష వాడుతూ బజార్లలో విధ్వంసాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత మేనకోడలి పెళ్లిని సైతం అడ్డుకున్న నీచ చరిత్ర జగన్‌ది అనినిప్పులు చెరిగారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలంటే దాడులు, బెదిరింపులు, నామినేషన్ల పత్రాల చించివేతలే గుర్తుకొచ్చేవి. కానీ నేడు ఎన్డీయే ప్రభుత్వంలో ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో ఉద్యోగులు, పోలీసులు అహర్నిశలూ శ్రమించి నిష్పక్షపాతంగా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ పారదర్శకత చూసి తట్టుకోలేకనే వైసీపీ బెంబేలెత్తుతోంది. సొంత చెల్లెలు వైఎస్ షర్మిల కుమార్తె వివాహానికి జగన్ వ్యవహరించిన తీరు ఆయన రాక్షస మనస్తత్వానికి నిదర్శనం. బెంగళూరు యలహంకలో కట్టుకున్న ఇంట్లో పెళ్లి ఏర్పాట్లు చేసుకుని, ఆహ్వాన పత్రికలు కూడా అచ్చువేయించిన తర్వాత అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటు. మేనకోడలికి దగ్గరుండి పెళ్లి చేయాల్సిన బాధ్యతను గాలికొదిలేసి ఇలా వ్యవహరించిన జగన్ అసలు మేనమామనా లేక కంసమామనా అనేది ప్రజలు ఆలోచించాలి. సొంత కుటుంబంలోని మహిళలకే గౌరవం ఇవ్వని వ్యక్తి రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలపై చూపేది ముమ్మాటికీ కపట ప్రేమ మాత్రమే. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం 175 నియోజకవర్గాల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువస్తూ, ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ చంద్రబాబు నాయుడు గారు ఈ వయసులో కూడా విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వాళ్ల కంటే పదునుగా మాట్లాడటం, ఎదురుదాడి చేయడం కూటమి నేతలకు చేతకాక కాదు. తెలుగుదేశం పార్టీకి ఒక క్రమశిక్షణ, ప్రజా సంక్షేమ వ్యవస్థ ఉంది కాబట్టే అభివృద్ధిపై దృష్టి పెట్టాం. పిచ్చి మాటలు, కాకి గోల మాట్లాడటం జగన్ మానుకోవాలి. సొంత బాబాయిని హత్య చేసిన రోజే పులివెందలలో జగన్ పతనం మొదలైంది. రాష్ట్రంలో దుర్యోధన, దుశ్శాసన పాలనను ప్రజలు ఎప్పుడో తరిమికొట్టారు. మళ్లీ ఆ రాక్షస పాలన రాదు, రానివ్వం. 2024 ఎన్నికల్లో ప్రజలు చొక్కాలు, కుర్చీలు రెండూ మడతపెట్టి ఇంటికి పంపించినా బుద్ధి రాలేదు. రాబోయే 2029 ఎన్నికలకు ఈ స్థానిక సంస్థల ఎన్నికలే బలమైన పునాది. 2024 నాటి ఫలితాలను మించి, 100 శాతం స్ట్రైక్ రేట్‌తో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడం ఖాయం. పులివెందులలోనే క్యాడర్ కాడి కింద పడేసింది. జగన్ మాటలను పార్టీ శ్రేణులే పట్టించుకోవట్లేదు. అందుకే నిరాశతో "రోడ్లపైకి రండి, తిరగబడండి, నరకండి"అంటూ రౌడీ మూకల తరహాలో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఈ విధ్వంసకర, అసహ్యకరమైన భాషను వెంటనే కట్టిపెట్టాలని జగన్‌మోహన్‌రెడ్డిని హెచ్చరిస్తున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

### కూటమి పాలనలో శరవేగంగా అభివృద్ధి... వైసీపీ క్రిమినల్ రాజకీయాలకు కాలం చెల్లింది

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వైసీపీ విధ్వంసకర, ఫ్యాక్షనిస్ట్ రాజకీయాలకు ప్రజలు శాశ్వతంగా చరమ గీతం పాడుతున్నారని ఎమ్మెల్యే శ్రీనివాసరావు స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వంఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా పుంజుకుంది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఐటీ పరిశ్రమలు,పెట్టుబడులు రాష్ట్రానికి వెల్లువెత్తుతున్నాయి. ప్రతి నియోజకవర్గం లోనూ పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి అంటే ఏమిటో, నిజమైన ప్రజాపాలన అంటేఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోంది. గతంలో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల తీరుమారలేదు. మళ్లీ నోరు పారేసుకుంటూ వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు. నోళ్లు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు. మీక్రిమినల్ మైండ్‌సెట్,ఫ్యాక్షనిస్ట్ బుద్ధులు ఈ రాష్ట్రంలో ఇకపై సాగవు, సాగనివ్వబోం. చొక్కాలు మడత పెట్టడం, ప్రగల్భాలు పలకడం మానుకోవాలి, ప్రజలే మీ చొక్కాలు, కుర్చీలు మడతపెట్టి మూలన కూర్చోబెట్టారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు 100శాతం స్ట్రైక్ రేట్‌తో క్లీన్ స్వీప్ చేయబోతున్నాయి. ఇప్పటికే అనేక చోట్ల ప్రజల ఆశీస్సులతో ఏకగ్రీవాలు సాధించాం. పోలింగ్ జరిగే చోట్ల కూడా తిరుగులేని మెజారిటీతో గెలవబోతున్నాం. 2019-24 మధ్య జరిగిన అరాచక పాలనకు,కూటమి అందిస్తున్న సంక్షేమ -అభివృద్ధి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు స్పష్టంగా గుర్తించారు. ప్రజలు అభివృద్ధిని, ఉపాధిని, శాంతిభద్రతలను కోరుకుంటున్నారు తప్ప హత్యారాజకీయాలను,రక్తపాతాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదించరు. పోలీసులను, ఎన్నికల అధికారులను భయభ్రాంతులకు గురిచేయడం జగన్‌మోహన్‌రెడ్డికి అలవాటుగా మారింది.గతంలోలా కాకుండా అధికారులు, పోలీసులు నిర్భయంగా,నిష్పక్షపాతంగా తమవిధులను నిర్వర్తిస్తున్నారు. పోలీసులు ఎవరి ఒత్తిళ్లకూ తలొగ్గాల్సిన అవసరంలేదు. శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రభుత్వం,ఎన్నికల కమిషన్‌పూర్తి అండగా ఉంటాయి. రౌడీయిజం చేస్తూ అడ్డగోలు భాష మాట్లాడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. జగన్‌మోహన్ రెడ్డి తీవ్రమైన నైరాశ్యంలో, అభద్రతాభావంలో మునిగిపోయారు. సొంత పార్టీ పరిస్థితి దిగజారిపోయిందని, ప్రజల్లో వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టంగా తేలడంతోనే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఎన్నికల ప్రొసీజర్ మొత్తం ముగిసి ఏకగ్రీవాలు అయ్యాక వచ్చి గగ్గోలు పెట్టడం సిగ్గుచేటు. సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మెజారిటీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రేపు పంచాయతీల పరిస్థితీ అదే. సొంత గడ్డపైనే ప్రజలు తిరస్కరిస్తుంటే ఇక రాష్ట్రంలో వైఎస్సార్సీపీకి భవిష్యత్తు ఎక్కడుంది? సొంత తల్లిని, చెల్లిని రోడ్డుకి ఈడ్చి, ఆస్తిలో వాటా ఇవ్వకుండా వేధించిన వ్యక్తి జగన్. మేనకోడలి పెళ్లి పత్రికలు అచ్చయిన తర్వాత కూడా అడ్డంకులు సృష్టించిన చరిత్ర ఆయనది. బాబాయి హత్యారాజకీయాల నేపథ్యం ఉన్న ఇలాంటి స్వార్థపరుడికి ప్రకృతి కూడా సహకరించదు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే జగన్ అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని, ఈ విషయాన్ని రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలూ గమనిస్తున్నారని యరపతినేని స్పష్టం చేశారు.

చైతన్యరథం

## విపత్తుకే ఎదురొడ్డి నిలిచే నాయకత్వం

# మా బాబు నిబద్ధత!

### అభివృద్ధి, సంక్షేమమే కాదు... విపత్తు నిర్వహణలోనూ ప్రత్యేక శ్రద్ధ

### రియల్‌టైమ్ పర్యవేక్షణతో సహాయక చర్యలు - ప్రజల ప్రాణాలే తొలి ప్రాధాన్యం

ప్రకృతి ప్రకోపిస్తే మనిషి ఎంతటి అభివృద్ధి సాధించినా ఒక్కసారిగా పరిస్థితులు తలకిందులవుతాయి. ఆకాశం నుంచి కుండపోతగా వర్షం కురుస్తుంటే... రహదారులు ధ్వంసమై, రాకపోకలు నిలిచిపోతే... ఎటు చూసినా నీరు, చీకటి, అడ్డంకులే కనిపిస్తుంటే ప్రజలకు కావాల్సింది ఒక్కటే... తమను ఆదుకునే ప్రభుత్వం ఉందన్న భరోసా. అలాంటి సమయంలో ప్రభుత్వ యంత్రాంగం ఎంత వేగంగా స్పందిస్తుంది? అందుబాటులో ఉన్న సాంకేతికతను ఎంత సమర్థంగా ఉపయోగిస్తుంది? ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఎంతటి సమన్వయంతో పని చేస్తుంది? అన్నదే పాలనకు అసలైన పరీక్ష.

విపత్తు వచ్చిన తర్వాత నష్టాన్ని లెక్కించడం కంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ముఖ్యం. ప్రమాదం ముంచుకొస్తున్నప్పుడు అప్రమత్తం చేయడం, చిక్కుకుపోయిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించడం,సహాయం అవసరమైన ప్రాంతాలకుతక్షణమే యంత్రాలను పంపించడం... ఇవన్నీ సమన్వయంతో సాగాలి. విపత్తు నిర్వహణలో వేగం, సమాచార సేకరణ, క్షేత్రస్థాయి స్పందన ఒకదానితో మరొకటి కలిసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి.



**కరెంట్ అనాలిసిస్**

**జమ్ము సాయి కల్యాణ్, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

#### సాంకేతికతను ప్రజల రక్షణకు ఉపయోగిస్తేనే అసలైన ప్రయోజనం

ప్రస్తుత కాలంలో ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి సంప్రదాయ పద్ధతులతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంఅత్యంత అవసరం. రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి వచ్చే సమాచారం, క్షేత్రస్థాయి అధికారుల నివేదికలు, ప్రజలు పంపించే ఫొటోలు, ఇతర సమాచారాన్ని సమన్వయం చేసుకుంటే ఎక్కడ సమస్య తీవ్రంగా ఉందో వేగంగా గుర్తించవచ్చు. ఏ ప్రాంతంలో రహదారి తెగిపోయింది? ఎక్కడ వాహనాలు నిలిచిపోయాయి? ఏ గ్రామానికి భారీ యంత్రాలు అవసరం? ఎక్కడ సహాయక బృందాలను పంపాలి? వంటి ప్రశ్నలకు తక్షణమే సమాధానాలు వెతకవచ్చు. సమాచారం సేకరించడం ఒక ఎత్తయితే, దాన్ని సరైన నిర్ణయంగా మార్చడం మరో ఎత్తు. అందిన సమాచారాన్ని విశ్లేషించి, సమీపంలో అందు బాటులో ఉన్న జేసీబీలు, ఇతర యంత్రాలను అవసర మైన ప్రాంతాలకు తరలించడం, అధికారుల మధ్య సమన్వయం కల్పించడం వంటి చర్యలు వేగంగా సాగాలి. సాంకేతికత తెచ్చిపెట్టే అసలైన మార్పు ఇదే. కంప్యూటర్ తెరపై సమస్యను గుర్తించడమే కాదు.. క్షేత్రస్థాయిలో దానికి పరిష్కారం చూపగలిగినప్పుడే పాలన ప్రజలకు ఉపయోగపడుతుంది. అందుబాటులో సమాచారం ఉండటం ఒక బలం... ఆ సమాచారంతో సకాలంలో చర్యలు తీసుకోవడం అసలైన పాలనా సామర్థ్యం.




#### ప్రకృతి విపత్తులే నాయకత్వానికి అసలైన పరీక్ష

అభివృద్ధి కావాలన్నా... సంక్షేమం అందాలన్నా... ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి. కానీ ప్రకృతి విపత్తులు విరుచుకుపడినప్పుడు మాత్రం నాయకత్వానికి అసలైన పరీక్ష ఎదురవుతుంది. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూ, రహదారులు ధ్వంసమై, రాకపోకలు స్తంభించి, ప్రజలు ప్రాణభయంతో ఉన్నప్పుడు పాలన ఎలా స్పందిస్తుంది? అధికార యంత్రాంగాన్ని ఎంత వేగంగా అప్రమత్తం చేస్తుంది? ప్రజలకు ఎంత త్వరగా భరోసా కల్పిస్తుంది? ఇక్కడే నాయకుడి కార్యదక్షతకు పరీక్ష!ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనితీరును ప్రత్యేకంగా ప్రస్తా వించుకోవాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు విపత్తు నిర్వహణపైనా దృష్టి పెట్టడం ఆయన పాలనా విధానంలో కీలకమైన అంశం. విపత్తు సమ యంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంచేయడం, అందు బాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కోవడం, సహాయక చర్యలు వేగంగా జరిగేలా సమన్వయం చేయడం... ఇవన్నీ ప్రజలకు భరోసా కల్పించే చర్యలు.

#### విపత్తు వస్తే వెనకడుగు కాదు.. ఎదురెళ్లడమే నిబద్ధత

చీకటి ఇంకా తొలగకముందే వర్షం ధారాపాతంగా కురుస్తుంటే... ఎక్కడ చూసినా రహదారులపై అడ్డంకులు కనిపిస్తుంటే... ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తుంటే.. అప్పుడు ప్రభుత్వ యంత్రాంగం నిద్రపోకూడదు. ప్రజల ప్రాణాలను కాపాడటమే మొదటి లక్ష్యంగా పనిచేయాలి. చంద్రబాబు పాలనలో విపత్తు నిర్వహణకు సాంకేతికతను జోడించడం, రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా సమాచారాన్ని సమన్వయం చేయడం, క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను వేగవంతం చేయడంపై పెట్టే దృష్టి ఈ సందర్భంలో ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ప్రజల నుంచి అందే సమాచారం, ఫొటోలు, క్షేత్రస్థాయి నివేదికలను ఉపయోగించి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించడం... అవసరమైన యంత్రాలను అక్కడికి తరలించడం.. దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించడం.. సహాయం అందించడంలో జాప్యం జరగకుండా చూడటం.. ఇవన్నీ సమర్థవంతమైన విపత్తు నిర్వహణలో కీలకం. కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు.. ఆ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించడం ముఖ్యం. ఆపద వచ్చినప్పుడు ఎవరు ఏమి మాట్లాడారన్నది కాదు.. ప్రజల కోసం ఎవరు ఎంత వేగంగా స్పందించారన్నదే ముఖ్యం! ఏమాటకామాటే చెప్పుకోవాలి! రాజకీయాలు, ఎన్నికలు, విమర్శలు ఎప్పుడూ ఉంటాయి. కానీ ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడం మాత్రం రాజకీయాలకు అతీతమైన బాధ్యత. ఆ సమయంలో తీసుకునే నిర్ణయాలు, అధికార యంత్రాంగాన్ని నడిపించే తీరు, ప్రజల ప్రాణాలకు ఇచ్చే ప్రాధాన్యం నాయకత్వంపై ప్రజల అభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. చంద్రబాబునాయుడు విషయంలో ప్రత్యేకంగా ప్రస్తావించే అంశం ఇదే. విపత్తు ఎదురైనా వెనక్కి తగ్గకుండా, అందుబాటులో ఉన్న వనరులను సమన్వయం చేస్తూ, పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించాలనే పట్టుదల ఆయనపాలనా శైలిలో కనిపిస్తుంది. ప్రకృతి సవాలు విసిరినప్పుడు దానికి ధైర్యంగా ఎదురొడ్డి నిలవాలనే సంకల్పం నాయకత్వంలో ఉండాలి. అదే సమయంలో ఆ సంకల్పం క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే సహాయంగా మారాలి. విపత్తుకే దడ పుట్టించేలా స్పందించాలంటే మాటల్లో పౌరుషం కాదు.. పనిలో పట్టుదల ఉండాలి! ప్రజల ప్రాణాలను కాపాడటం, బాధితులకు సహాయం అందించడం, దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి నిలబెట్టడం.. ఇవే ఆ పట్టుదలకు అసలైన కొలమానాలు.

#### బాబు వర్సెస్ విపత్తు... ప్రజలకు కావాల్సింది భరోసా

ప్రకృతి విపత్తు ఎంతటి నష్టాన్ని కలిగించినా, ప్రజలు తిరిగి కోలుకునేలా చేయడం ప్రభుత్వానికి ఉన్న బాధ్యత. రహదారులు పునరుద్ధరించాలి.. విద్యుత్ సరఫరా తిరిగి అందుబాటులోకి రావాలి. తాగునీరు, ఆహారం, వైద్యం అందాలి. నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలవాలి. విపత్తు సమయంలో ప్రారంభమైన సహాయక చర్యలు, ఆ తర్వాత పునరావాసం వరకు నిరంతరం కొనసాగాలి. ఇక్కడ చంద్రబాబు నాయకత్వంపై ఆయన అభిమానులు వ్యక్తం చేసే విశ్వాసం అర్థం చేసుకోవచ్చు. ఎలాంటి సవాలు ఎదురైనా రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టాలనే సంకల్పంతో ముందుకు సాగుతారనే ఆశ వారిలో ఉంది. అయితే ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేది క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలే. ఎంతమందికి సహాయం అందింది? ఎంత త్వరగా రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి? బాధితుల సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయి? అన్న అంశాలే పాలనకు నిజమైన కొలమానాలు. అభివృద్ధి, సంక్షేమం ఒకవైపు.. విపత్తు నిర్వహణ మరోవైపు. రెండింటినీ సమర్థంగా నిర్వహించగలిగితేనే ప్రజలకు స్థిరమైన భరోసా లభిస్తుంది. ప్రకృతి పరీక్ష పెట్టిన ప్రతిసారీ మరింత అప్రమత్తంగా మారుతూ, గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, ప్రజల రక్షణకు వ్యవస్థలను బలోపేతం చేయడం అవసరం.

#### ప్రజల కోసం నిలబడే నాయకత్వమే ముఖ్యం

అభివృద్ధి పనులు చేయడం, సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతలైతే... ఆపద సమయంలో ప్రజలను ఆదుకోవడం ఆ బాధ్యతలో అత్యంత కీలకమైన భాగం. విపత్తు వేళ వేగంగా స్పందించే యంత్రాంగం, సమన్వయంతో పనిచేసే అధికారులు, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వం ప్రజలకు ధైర్యాన్ని ఇస్తాయి. అందుకే చంద్రబాబు మద్దతుదారుల మాటల్లో చెప్పాలంటే.. 'బాబా? విపత్తా?' అనే ప్రశ్న ఎదురైతే, విపత్తును ఎదుర్కొని రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టగలరనే నమ్మకం మాకు మా బాబుపైనే!' ఆ నమ్మకాన్ని నిలబెట్టేది నినాదాలు కాదు.. ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు, బాధితులకు అందే సాయం, రాష్ట్రాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చే కృషి. విపత్తు ఎంతటి సవాలు విసిరినా ప్రజల పక్షాన నిలబడి, రాష్ట్ర పునరుద్ధరణకు కృషి చేయడమే నాయకత్వానికి నిజమైన పరీక్ష.

ప్రకృతి పరీక్షిస్తుంది... పాలన స్పందించాలి...
ప్రజలకు భరోసా కలగాలి!

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకవైపు పేదలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, మరోవైపు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విద్య, వైద్య రంగాల అభివృద్ధి, సామాజిక న్యాయం.. ఇలా రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన ప్రతి రంగంలోనూ పనులను వేగవంతం చేస్తోంది.




# అభివృద్ధి- సంక్షేమం- సామాజిక న్యాయం- సుపరిపాలనకు చిరునామా కూటమి ప్రభుత్వం!

## సూపర్‌సిక్స్..సంక్షేమానికి బలమైన పునాది



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2, స్త్రీశక్తి వంటి పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. తల్లికి వందనం ద్వారా 42.69 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.20 వేల కోట్ల మేర జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అన్నదాత సుఖీభవ కింద 46.85 లక్షల మంది రైతులకు మూడు విడతల్లో రూ.12,485.41 కోట్లు అందించినట్లు తెలిపింది. దీపం-2 పథకం ద్వారా ఇప్పటివరకు 5.1 కోట్ల గ్యాస్ సిలిండర్లకు సంబంధించి రూ.3,942 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం పేర్కొంది. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. ఇప్పటివరకు 101 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదయ్యాయని, ఇందు కోసం రూ.3,550 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. అర్హులైన పింఛనుదారులకు ఆర్థిక భరోసా అందిస్తూ, అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 269 కేంద్రాల ద్వారా పేదలకు భోజనం అందిస్తోంది. ఈ పథకాలన్నీ సామాన్య కుటుంబాల ఖర్చులను తగ్గించి వారి జీవనానికి అండగా నిలిచే లక్ష్యంతో అమలవుతున్నాయి.

## పెట్టుబడులు..యువతకు ఉద్యోగ అవకాశాలు

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమలను ఏర్పాటు చేయడం, యువతకు ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతల్లో ఉన్నాయి. చంద్రబాబు నాయుడు గారి అనుభవం, నారా లోకేష్ చొరవతో గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్, కాగ్నిజెంట్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు పలు రంగాల్లో పెట్టుబడుల ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలోనూ ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది సహా వివిధ విభాగాల్లో నియామకాలు చేపట్టింది. మరిన్ని ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించింది. పెట్టుబడులు కార్యరూపం దాల్చి పరిశ్రమలు ప్రారంభమైతే స్థానిక యువతకు ఉద్యోగాలు, చిన్న వ్యాపారాలకు అవకాశాలు, రాష్ట్రానికి అదనపు ఆదాయం లభిస్తాయి. యువగళం సందర్భంగా ఇచ్చిన ఉద్యోగాల హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడం కీలకం.

## సామాజిక న్యాయానికి ప్రాధాన్యం

బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, సంప్రదాయ వృత్తిదారులకు అభివృద్ధి ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బీసీలకు 34 శాతంపైగా రిజర్వేషన్ల కల్పన దిశగా చర్యలు, ఎస్సీ వర్గీకరణ అంశంపై సామరస్యపూర్వక పరిష్కారం, గిరిజనులకు మెరుగైన రిజర్వేషన్ ప్రయోజనాల కల్పనపై దృష్టి సారించింది. ఆదరణ-3 ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు పనిముట్లు, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం, గౌడ, గీత కార్మికులు, వడ్డెరలు, మత్స్యకారులు, స్వర్ణకారుల జీవనోపాధికి తోడ్పడే చర్యలను ప్రభుత్వం ప్రకటించింది. మైనారిటీల సంక్షేమానికి 2026--27 బడ్జెట్‌లో రూ.3,670 కోట్లు కేటాయించినట్లు వెల్లడించింది. వివిధ మతాలకు చెందిన సేవకులకు గౌరవ వేతనాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకూ ప్రాధాన్యత ఇస్తోంది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఉపాధి, ఆర్థిక స్వావలంబన, విద్యలో అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించాలన్నది ఈ చర్యల లక్ష్యం.

## పోలవరం..సాగునీరు, తాగునీటికి భరోసా

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం రాష్ట్రానికి అత్యంత కీలకం. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనులు దెబ్బతిన్నాయని విమర్శించిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతోంది. పోలవరంతో పాటు పట్టిసీమ, హంద్రీ-నీవా, వెలిగొండ వంటి ప్రాజెక్టులు, నదుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.35 వేల కోట్లతో పనులు చేపట్టే లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తాగునీరు అందించ డం, అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, చెరువుల అభివృద్ధికి రూ.10,319 కోట్లతో 281 ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వస్తుంది. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది.

## అమరావతి..రాష్ట్ర ప్రగతికి కేంద్ర బిందువు



ప్రజారాజధాని అమరావతి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రాజధాని పనులను తిరిగి వేగవంతం చేస్తూ, అమరావతిని పరిపాలన, వాణిజ్యం, విద్య, వైద్యం, ఐటీ రంగాల అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాజధాని నిర్మాణం ద్వారా నిర్మాణరంగంతో పాటు రవాణా, ఆతిథ్యం, వ్యాపార, సేవారంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రైతులు సమకూర్చిన భూములను సమర్థంగా వినియోగించి సంపద సృష్టించడం, ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అభివృద్ధికీ ఉపయోగించడం ముఖ్యం. అమరావతి అభివృద్ధితో పాటు 175 నియోజకవర్గాల్లోనూ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవడం ద్వారా స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

## విద్య, వైద్యరంగాల్లో అభివృద్ధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు, 'ముస్తాబు' వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. వైద్య రంగంలో నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లింపులు, ఎన్టీఆర్ వైద్యసేవకు నిధుల కేటాయింపు ద్వారా పేదలకు చికిత్స అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తోంది. 2026--27 బడ్జెట్‌లో వైద్యారోగ్య రంగానికి రూ.19 వేల కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.4 వేల కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఉచిత వైద్య సహాయ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు వెల్లడించింది. విద్య, వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించడం ద్వారా పేద కుటుంబాలపై ఆర్థికభారం తగ్గించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చు.

## శాంతిభద్రతల పరిరక్షణ

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు, పోలీసు శాఖలో డ్రోన్ సాంకేతికత వినియోగం, మహిళా సహాయ డెస్కులు, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక పోలీసు స్టేషన్లు, క్లౌడ్ పెట్రోలింగ్ వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. మాదక ద్రవ్యాల నుంచి యువతను కాపాడటం, మహిళలకు భద్రత కల్పించడం, సైబర్ నేరాలను అరికట్టడం, చట్టాన్ని సమర్థంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంచడమే లక్ష్యం.

## రహదారులు, పోర్టులు, ఇళ్ల నిర్మాణం

రాష్ట్రంలో రవాణా సదుపాయాలను మెరుగుపరిచేందుకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, కొత్త బీటీ, సీసీ రహదారుల నిర్మాణం, జాతీయ రహదారుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టుల అభివృద్ధి, విమానాశ్రయాలు, రైల్వే లైన్ల విస్తరణ ద్వారా వాణిజ్యం, పారిశ్రామిక రంగాలకు కొత్త అవకాశాలు కల్పించాలన్నది లక్ష్యం. పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు గృహ నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 5.5 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహించగా, మరో ఐదు లక్షల ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. రహదారులు, పోర్టులు, రైల్వేలు, గృహ నిర్మాణం వంటి పనులు పూర్తయితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

## ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ సమగ్ర అభివృద్ధి

ఉత్తరాంధ్రలో భోగాపురం విమానాశ్రయం, మూలపేట పోర్టు, ఐటీ కారిడార్, డేటా సెంటర్లు, పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. విశాఖ రైల్వే జోన్, ఉక్కు పరిశ్రమ పరిరక్షణ, తీరప్రాంత వాణిజ్యానికి సంబంధించిన ప్రాజెక్టులు కూడా కీలకమైనవి. కోస్తా ప్రాంతంలో పోర్టులు, మత్స్య పరిశ్రమ, ఆహార ప్రాసెసింగ్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా రైతులు, మత్స్యకారులు, వ్యాపారులకు ప్రయోజనం కలిపిస్తూ ఉంది. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానవన పంటలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, పెట్టుబడుల ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నది రాయలసీమ రైజింగ్ లక్ష్యం. రూ.లక్ష కోట్లతో ఉద్యానవన హబ్ అభివృద్ధి, పరిశ్రమల ద్వారా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాల విస్తరణ వంటి ప్రణాళికలు ఈ ప్రాంత భవిష్యత్తుకు కీలకం. ప్రతి ప్రాంతానికి ఉన్న వనరులను వినియోగించుకుని, అభివృద్ధి ఫలాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడమే సమగ్ర ప్రగతి.



## వైసీపీ పాలన, కూటమి పాలనకు మధ్య తేడా

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్యనిషేధం, అమ్మఒడి, విద్యుత్ ఛార్జీలు, రాజధాని, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగ నియామకాలు, అమరావతి నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది.

## కూటమి లక్ష్యం అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సుపరిపాలనను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది. నారా లోకేష్ గారి చొరవతో పెట్టుబడులు, ఐటీ రంగం, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత పెరుగుతోంది. పేదలకు సంక్షేమం, రైతులకు సాగునీరు, మహిళలకు ఆర్థిక భరోసా, యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతోంది.





## కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి : ఎం.వి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 64వ వార్డులో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కంచరపాలెం పరిధిలో జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా తెదేపా అభ్యర్థిని ఈతలపాక సుజాతకు మద్దతుగా వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. కంచరపాలెంలోని నలందనగర్, సిద్ధార్థ నగర్, శ్రీనగర్, ఊర్వశి కూడలి తదితర ప్రాంతాల్లో ఈతలపాక సుజాతతో కలిసి వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఇంటింటికీ వెళ్లి స్థానిక ఓటర్లను కలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వంతోనే విశాఖ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన టీడీపీ అభ్యర్థిని ఈతలపాక సుజాతకు, మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణికి ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రణవ్ గోపాల్ విజ్ఞప్తి చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంచరపాలెంలోని నూకాలమ్మ అమ్మవారిని ప్రణవ్ గోపాల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లగా, ప్రజలు అడుగడుగునా హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. కూటమి హాయంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు.

## వినుకొండ అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి... చీఫ్ విప్ జీవీ పిలుపు

### విద్యావంతులు, మహిళలు, సేవాభావం కలిగిన అభ్యర్థులను ప్రజల ముందుంచాం



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం కలిగిన మంచి వ్యక్తులను, చదువుకున్న విద్యావంతులను, మహిళలను కూటమి అభ్యర్థులుగా ప్రజల ముందుకు తీసుకొచ్చామని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. తమ వార్డు, తమ పట్టణం అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో పాటు సేవాభావం కలిగిన వ్యక్తులను అభ్యర్థులుగా బరిలో నిలిపామని పేర్కొన్నారు. వైసీపీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థుల నేపథ్యాన్ని కూడా ప్రజలు పరిశీలించాలని జీవీ కోరారు. గంజాయి, గుట్కా కార్యకలాపాలతో సంబంధాలున్నవారికి, రౌడీషీటర్లకు వైసీపీ బీఫారాలు ఇచ్చిందని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను గెలిపిస్తే సమాజానికి ఎలాంటి మేలు జరుగుతుందని, వార్డులు ఎలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. ఇలాంటి అరాచక శక్తులను ప్రోత్సహించడం ఎంత వరకు కరెక్ట్ అనేది ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినుకొండ పట్టణంలో కూటమి ఛైర్మన్ అభ్యర్థి షమీమ్ ఖాన్‌తో పాటు మొత్తం 36 వార్డుల్లో పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని జీవీ కోరారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో వినుకొండ పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటితో చేపట్టాల్సిన పనులను ప్రారంభించామని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వారికి ప్రజలు తమ సమస్యలపై ఒక్క వినతిపత్రం అందించినా, ప్రాధాన్యత క్రమంలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులు పూర్తిచేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎన్ఎస్‌పీ కాలనీలో అద్భుతమైన స్టేడియం నిర్మించనున్నామని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తిచేయడంతో పాటు పార్కులు, షాదీఖానా, అంబేద్కర్ భవన్, టీటీడీ కల్యాణమండపం, బీసీ భవన్ నిర్మాణాలకు అవసరమైన భూమిని కేటాయించామని చెప్పారు. వీటికి సంబంధించిన పనులను కూడా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. సెంట్రల్ డివైడర్, లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినుకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జీవీ పేర్కొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎంపీ కేశినేని విస్తృత పర్యటన

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 43, 56, 57, 58వ డివిజన్ల నాయకులతో ప్రత్యేక సమావేశం



విజయవాడ (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విస్తృత పర్యటనలు, సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 43, 56, 57, 58వ డివిజన్ల నాయకులతో ఎంపీ చిన్ని ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ఎన్నికల ప్రచార సరళి, స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజల అవసరాలపై నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులతో చర్చించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ కేశినేని చిన్ని కార్పొరేటర్ అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

### కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలి

కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. కూటమిలో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి విజయం సాధించినా, ఆ విజయం కూటమి విజయంగానే భావించాలని సూచించారు. పార్టీల మధ్య సమన్వయం, నాయకుల మధ్య ఐక్యత, కార్యకర్తల సమష్టి కృషి కూటమి విజయానికి కీలకమని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు.

### 43వ డివిజన్ ప్రజల సమస్యలపై ఎంపీ కేశినేని శివనాథ్ హామీ

43వ డివిజన్ పరిధిలోని వీఎంసీ కాలనీ ప్రజలు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎంపీ కేశినేని చిన్ని దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రాజీవ్ శర్మ నగర్, కేఎల్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన ఎంపీ కేశినేని చిన్ని, ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, ఆకుల రాఘవేంద్రరావు, గుర్రం కనకదుర్గ, గుర్రం కొండ, అశోక్, కొట్టేటి రమణ, బొడ్డు నాగలక్ష్మి, అన్నం సాయి సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ
- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, కుడుపూడి సత్తిబాబు



రాజవొమ్మంగి (చైతన్యరథం): పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలంలో జడ్పీటీసీ అభ్యర్థి మఠం విజయభాస్కర్, ఎంపీటీసీ అభ్యర్థులు కొమిలిదేవి, జర్తా సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలవరం జిల్లా టీడీపీ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జగ్గయ్యపేటలో కూటమి నేతల ఎన్నికల ప్రచారం



జగ్గయ్యపేట (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డులో కూటమి అభ్యర్థులకు మద్దతుగా మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్, సీనియర్ నాయకులు శ్రీరాం సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీరాం సుబ్బారావు కుమార్తె నరేంద్రుల వినీత, శ్రీరాం రాజగోపాల్ సతీమణి శ్రీరాం అమ్మాజీ, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీవల్లి, 14వ వార్డు కూటమి అభ్యర్థి కొరకుటి వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... దాదాపు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశంపార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న సీనియర్ నాయకులు శ్రీరాం సుబ్బారావు సేవలను ప్రజలు గుర్తించాలని కోరారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను, ప్రజాసేవలో ఆయన చేసిన కృషిని గౌరవిస్తూ, ఆయన కుమార్తె నరేంద్రుల వినీతని మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా, 14వ వార్డు కూటమి అభ్యర్థి కొరకుటి వెంకటేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని, జగ్గయ్యపేట మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీలోని మొత్తం 36 వార్డుల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు అందించి, పట్టణ అభివృద్ధికి బాటలు వేయాలని నెట్టెం రఘురాం కోరారు.

## మీ ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయడం గుంటూరు నగర అభివృద్ధికి బాటలు పరచడమేనని, మీ ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పాలని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక డివిజన్లలో 17బి20, 21, 23 కార్పొరేటర్ అభ్యర్థులు షేక్ నయీముద్దీన్, సరస్వతి వెంకట కృష్ణంరాజు, పాలపర్తి సాయివనజ, బత్తుల ప్రసాద్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి డివిజన్ లోనూ ప్రజలు కూటమి నేతలకు బ్రహ్మరథం పట్టారు. రెండున్నరేళ్లలో అన్ని వర్గాలకు మేలు జరగడంతో అభివృద్ధిని కొనసాగించేందుకు కూటమి నేతలకు తాము మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఆర్థిక సంఘ నిధులు మంజూరవుతాయని, తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, దీనికి అడ్డుకునేందుకు గొడ్డలి కుయుక్తులు పన్నుతోందని ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. రాష్ట్రంలో త్వరలో నూతన పింఛన్లు మంజూరు చేయబోతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించబోతున్నామని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి బలం చేకూర్చడం ద్వారా గుంటూరు నగరంలో మరింత అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు.

## ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు విస్తృత పర్యటన

**●ఓడలరేవు వద్ద దెబ్బతిన్న 200 బోట్ల పరిశీలన.. మత్స్యకారులకు సహాయం అందేలా చర్యలు**



అమలాపురం (చైతన్యరథం): ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు బుధవారం ఉదయం 6 గంటల నుంచే విస్తృతంగా పర్యటించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం, గోపాయిలంక, గోడి, బెండమూరిలంక, ఓడలరేవు, కొమరగిరిపట్నం, నక్కారామేశ్వరం గ్రామాలను సందర్శించి తుఫాన్ కారణంగా ఏర్పడిన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. ఓడలరేవు వద్ద తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 200 బోట్లను ఎంపీ పరిశీలించారు. నష్టపోయిన మత్స్యకారులను పరామర్శించి, ఉపాధి, ఆస్తి నష్టం ఎదుర్కొన్న వారికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### సహాయక చర్యలు వేగవంతం చేయండి

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బాధితులకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో రహదారులపై కూలిన చెట్లను స్వయంగా తొలగిస్తూ సహాయక చర్యల్లో ఎంపీ పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

## తుఫాన్ పునరుద్ధరణ పర్యటనలో ఎమ్మెల్యే అయితాబత్తుల

**● అల్లవరం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటన... బాధితులకు అండగా ఉంటామని భరోసా**



అమలాపురం (చైతన్యరథం): ‘అర్నాబ్’ తుఫాన్ ధాటికి దెబ్బతిన్న అల్లవరం మండలంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు క్షేత్రస్థాయిలో పర్యటించారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌తో కలిసి మండలంలోని ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బాధితులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని ముందుకు నడిపిస్తున్నారని, తుఫాన్ దాటికి దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్యం, పడిపోయిన వృక్షాల తొలగింపు చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతున్నామని, బాధితులందరికీ కూటమి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## అర్నబ్ తుఫాన్ ప్రభావిత గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): మండలం కుమారదేవం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సందర్శించారు. అర్నబ్ తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. విద్యార్థినులకు తాగునీరు, ఇతర అవసరాలకు నీటి ఇబ్బంది కలగకుండా వెంటనే వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. అలాగే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగే వరకు ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థినుల అవసరాలు, వారి ఇబ్బందుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వట్టికూటి వెంకటేశ్వరరావు, చావా శ్రీను పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే గోరంట్ల సుడిగాలి పర్యటన

**●తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితుల పరిశీలన**

**●పునరావాస కేంద్రాల్లో బాధితులతో మాట్లాడి వివరాల సేకరణ**



రాజమహేంద్రవరం(చైతన్యరథం): రూరల్ నియోజకవర్గ పరిధిలో అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాలను రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గూడ్స్ గేటు వద్ద డ్రైనేజీ, తూర్పు రైల్వే స్టేషన్ ఆవరణలోని డ్రైనేజీ వ్యవస్థ, సాయిబాబా ఆలయం వద్ద నూతనంగా నిర్మించనున్న పంప్‌హౌస్ ప్రాంతాలను పరిశీలించి, అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఆల్కాట్ గార్డెన్స్‌లోని మున్సిపల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న తుఫాను బాధితులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు సేకరించారు. తుఫాను నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కళ్యాణ మండపంలో సుమారు 120 కుటుంబాలకు చెందిన 400 మందికి పైగా బాధితులకు ఈ పునరావాస కేంద్రంలో ఆశ్రయం కల్పించారు. బాధితులకు అవసరమైన సదుపాయాలు అందేలా అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలిస్తూ, వారి సమస్యలను తెలుసుకున్నారు. రూరల్ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా పలువురితో మాట్లాడి తుఫాను ప్రభావం, స్థానిక పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత ప్రాంతాల్లో అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అంశాలపై దృష్టి సారించారు.

## వరద ప్రాంతాల్లో జ్యోతుల నవీన్ పర్యటన... సహాయక చర్యలు ముమ్మరం



జగ్గంపేట (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు జగ్గంపేటలో వరద నీరు పోటెత్తింది. జగ్గంపేట ఎస్సీ కాలనీ, దేవి సెంటర్ ఎదురుగా, పేకేటి వీరమ్మ చెరువు కాలువ తదితర ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోయాయి. వరద పరిస్థితిని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రత్యక్షంగా పరిశీలించారు. వరదలో చిక్కుకున్న ప్రాంతాల్లో కలియతిరిగి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ల సహాయంతో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మురుగునీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టించారు. వరద నీటిలో మునిగిపోయిన బాధిత కుటుంబాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పంచాయతీ అధికారులకు, నాయకులకు జ్యోతుల నవీన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు, టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి జీను మణిబాబు, జగ్గంపేట టీడీపీ అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పీలా మహేష్, బోండా రాజేష్, మారిశెట్టి గంగ, కోడూరి రమేష్, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే వనమాడి కొంబాబు పర్యటన



కాకినాడ (చైతన్యరథం): అర్నబ్ తుఫాను ప్రభావంతో కాకినాడ నగరంలో ఈదురు గాలులు, భారీ వర్షాలు నేపథ్యంలో బుధవారం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు బుధవారం తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావస కేంద్రాల్లో సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. కుంబాభిషేకం రేవు, ఏటిమొగ, NTR నగర్, దుమ్ములపేట, పరలోవ పేట, న్యూ పోర్ట్, బర్మా సాల్, మహాలక్ష్మి నగర్, ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కాకినాడ నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న తుఫాను బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో కాకినాడ నగరంలో తీవ్ర నష్టం ఏర్పడిందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు చర్యలో భాగంగా 17 పునరావస కేంద్రం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలను తరలించడం జరిగిందని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, పునరావస కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ భోజనం ఏర్పాట్లు వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. తుఫాను దాటికి ఎంతో మంది మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

## ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తోనే గ్రామ, పట్టణాల అభివృద్ధి సాధ్యం: దేవినేని ఉమా

**●స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి**

**●పరిటాలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి**



కంచికచర్ల (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మరింత వేగంగా ముందుకు సాగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి బలోపేతం కావాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తోనే గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బుధవారం కంచికచర్ల మండలం పరిటాలలో జెడ్పీటీసీ అభ్యర్థి మోరకొండ ఏడుకొండలు, ఎంపీటీసీ అభ్యర్థులు షేక్ షఫీవుల్లా, తంగిరాల రమ్య, కోగంటి శివ నాగమల్లేశ్వరి ల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న దేవినేని ఉమా వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, గత ప్రభుత్వ విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని రెండేళ్లలో తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కంచికచర్ల మండల జెడ్పీటీసీ స్థానంతో పాటు అన్ని ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**●అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు... బైక్‌లపై రావద్దు... ప్రజలకు సూచన**



గుడివాడ (చైతన్యరథం): తుఫాను ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అప్రమత్తమయ్యారు. నందివాడ రూరల్, గుడివాడ టౌన్, గుడ్లవల్లేరు మండలాల కూటమి నాయకత్వంతో టెలిఫోన్ గ్రూప్ కాల్‌లో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని ఆరా తీశారు. గ్రామాల్లో, పట్టణంలో సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా కారును తానే డ్రైవ్ చేసుకుంటూ గుడివాడ పట్టణంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. రోడ్లపై కూలిన చెట్ల తొలగింపు పనులను స్వయంగా పరిశీలించారు. ఏలూరు రోడ్డు, బస్టాండ్, మార్కెట్ సెంటర్, జైన్ స్ట్రీట్, ఆర్డీఓ కార్యాలయ రోడ్డు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. లింగవరం సబ్‌స్టేషన్ వద్ద మెయిన్ లైన్ మరమత్తు పనులను పరిశీలించారు. తుఫాను తీవ్రత పూర్తిగా తగ్గే వరకు ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని ఎమ్మెల్యే సూచించారు. వీలైనంత త్వరగా అన్ని ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడతామన్నారు.

# గెలుపుపై ఆశలు వదులుకున్న వైసీపీ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**●ఆ పార్టీకి వేసే ఓటు పట్టణాభివృద్ధికే చేటు... అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే అధికారులు, గుత్తేదారుల్ని నిలదీయండి**



చిలకలూరిపేట (చైతన్యరథం): తమకోసం పనిచేసే వారినే ప్రజలు గెలిపించాలని, చుట్టపుచూపుగా వచ్చి ఓట్లకోసం డ్రామాలాడే వారిని, అరాచకం.. అవినీతికి పాల్పడే పార్టీని నమ్మితే మరోసారి కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటారని శాసనసభ్యులు ప్రత్తిపాటి హెచ్చరించారు. మంగళవారం ఆయన చిలకలూరిపేట మున్సిపాలిటీలో ఒకేరోజు 8 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కూటమి ఛైర్ పర్సన్ అభ్యర్థి తోట రాజరాజేశ్వరి, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్రత్తిపాటి పురప్రచారం కొనసాగించారు. 34, 37, 38, 39, 40, 41, 42, 46 వార్డుల్లో ప్రచారం చేసిన ప్రత్తిపాటి.. కూటమి ప్రభుత్వ సంక్షేమపథకాలు, రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సాధించిన పెట్టుబడులు, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, ఉపాధి అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

**వైసీపీ గెలుపుపై ఆశలు వదిలేసుకుంది.. ఆ పార్టీకి వేసే ప్రతి ఓటు.. అభివృద్ధికి చేటే**

దేశంలో ఏ ప్రభుత్వానికి సాధ్యం కాని, అభివృద్ధి సంక్షేమం కూటమి పాలనలో ఏపీలో సాధ్యమవుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్‌లు ప్రతి నిమిషం ప్రజల గురించే ఆలోచిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నమ్మినవారిని, నమ్ముకున్న పార్టీని ముంచేసేలా కొందరు ప్రజల్లో నటిస్తున్నారని, ముఖం తెలియని వారిని గెలిపించి గతంలో ఎంతో నష్టపోయారని, వారిని, వారిపార్టీని నమ్మవద్దని ప్రత్తిపాటి ప్రజలకు హితవుపలికారు. ప్రతి వార్డులో కూటమి అభ్యర్థుల్నే మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

**అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే నిలదీయండి**

మున్సిపాలిటీలో అత్యంత పిన్నవయసులో ఛైర్ పర్సన్ అవుతున్న మొదటి వ్యక్తిగా కూటమి అభ్యర్థి తోట రాజరాజేశ్వరి నిలవబోతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి రూ.52కోట్లతో పనులు చేపట్టామని, పనులన్నీ సకాలంలో పూర్తవుతాయన్నారు. పనుల్లో జాప్యం జరిగితే ప్రజలు నేరుగా గుత్తేదారుసంస్థల్ని, అధికారుల్ని నిలదీయాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చొక్కాలు మడతపెట్టడం కాదు.. చట్టం ముందు తలవంచడం నేర్చుకో జగన్ రెడ్డి



గుంటూరు (చైతన్యరథం): పులివెందులలో జగన్ రెడ్డి ఓటమిని తట్టుకోలేక అధికారులను బెదిరించే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం జగన్ దివాళాకోరుతనానికి నిదర్శనం. నీ వైసీపీ కార్యకర్తలేమో రప్ప రప్ప అంటున్నారు.. నువ్వేమో చొక్కాలు మడతపెడతానంటూ ఎవరిని భయపెట్టాలనుకుంటున్నావా? అని గుంటూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వాసు పొదిలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉండగానే ఈ స్థాయిలో హెచ్చరికలు చేస్తుంటే.. తిరిగి అధికారంలోకి వస్తే పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాజారెడ్డి రాజ్యాంగం.. అధికారం పోయాక రాజారెడ్డి 2.0 రాజ్యాంగం రాసుకున్నారా ఏంటి? అధికారులను హెచ్చరించడం, కార్యకర్తలను భయపెట్టడం రాజకీయ నాయకత్వానికి నిదర్శనం కాదు. కడపలో నీ రాజకీయ కోటకు బీటలు పడుతున్నాయనే ఆందోళనతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నావా? పులివెందులలో 65 ఎంపీటీసీ స్థానాలకు గాను 64, ఆరు జడ్పీటీసీ స్థానాలకు గాను నాలుగు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఏ ఒక్క స్థానంలోనైనా ఏకగ్రీవం జరిగితే ఎమ్మెల్యే సీటు ఇవ్వనని గతంలో ప్రకటించిన జగన్ రెడ్డి, వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీ చేస్తారా లేదా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు. అధికారులు రాజ్యాంగం, చట్టాల ప్రకారం పనిచేయాలి తప్ప రాజకీయ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు. బెదిరింపులతో కాదు.. ప్రజాస్వామ్య విలువలతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలి. ప్రేమాభిమానాలతో ప్రజల మనసులు గెలిచి, వారి మన్ననలు పొందాలి. సొంత కుటుంబంలోనే విభేదాలు పరిష్కరించుకోలేని వ్యక్తి ప్రజలందరి విశ్వాసాన్ని ఎలా చూరగొంటారు? అని వాసు ప్రశ్నించారు.

# టీడీపీతోనే మైనార్టీ వర్గాల అభివృద్ధి... పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ నూర్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నవంబరు 1న జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగే మైనారిటీలు అందరూ కలిసి కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ నూర్ కోరారు. మైనారిటీలంతా తమ ఓటు హక్కును వినియోగించుకొని కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. జగన్ ప్రభుత్వం హయాంలో భయభ్రాంతులు చేసి టీడీపీ వాళ్లను నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వ హయాంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ జరుగుతూ ఉంటే జగన్ ఓటమి భయంతో కూటమి ప్రభుత్వంపై కుట్రలు చేస్తూ ఎన్నికలు ప్రక్రియను అడ్డుకునేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో తీరులా జగన్‌రెడ్డి వ్యవహ రిస్తున్నారు. పురపాలికల్లో సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు బాటలు వేస్తున్నారని, జగన్ హయాంలో ఏ విధమైన అభివృద్ధి జరగలేదని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం, సుపరిపాలన కావాలంటే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అలానే మైనారిటీలకు ఇచ్చిన 11 మున్సిపాలిటీ ఛైర్మన్లు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో కూడా కూటమి ప్రభుత్వంనీ గెలిపించుకోవాలని కోరారు.

# అభివృద్ధికి కొనసాగింపే లక్ష్యం! : కోవెలమూడి లక్ష్మీ

**●ఇన్నర్‌రింగ్ రోడ్డులో రావెళ్ళ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం**



గుంటూరు (చైతన్యరథం) : నగర కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులో రావెల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు, రావిపాటి సాయి, వజ్జ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ...** గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి విజయం ఏకపక్షంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వర్ష ప్రభావం ఉన్నప్పటికీ మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో భారీ మెజారిటీ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ...** తనను మేయర్‌గా చూడాలన్న ఆకాంక్షతో ఆదరిస్తున్న ప్రతి తెలుగుదేశం, బీజేపీ, జనసేన కుటుంబ సభ్యులకు, నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగింపుగా గుంటూరు నగరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గత 11 నెలల్లో మేయర్‌గా ఉన్న సమయంలో నాని నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూ, నగర ప్రజలకు స్పష్టంగా కనిపించేలా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు.

**టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర మాట్లాడుతూ...** కూటమికి మద్దతు తెలుపుతున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతికూల వాతావరణంలోనూ ప్రజలు సమావేశానికి హాజరై తమ ఆదరణను చాటడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు, రావిపాటి సాయి, వజ్జ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలోకి చేరికలు... ఆహ్వానించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 31వ డివిజన్‌కు చెందిన పలువురు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు నాలుగు చక్రాల బండ్ల పంపిణీ, ముస్లిం సోదరుల అంత్యక్రియల కోసం రూ.15 లక్షల విలువైన వాహనం అందజేత, పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 55 మంది విద్యార్థులకు ఢిల్లీ విహారయాత్ర వంటి కార్యక్రమాలు తమను ఆకర్షించాయని పేర్కొన్నారు. అలాగే, ప్రతి వారం డివిజన్లలో మెగా వైద్య శిబిరాల నిర్వహణ, మహిళలు, కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలు చేపడుతూ ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండటాన్ని అభినందించారు.

# నూతన ఎంపీటీసీలు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మొత్తం 60 ఎంపీటీసీ స్థానాలకు 60 స్థానాలు ఏకగ్రీవం కావడంతో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నూతన ఎంపీటీసీలకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎంపీపీలు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేస్తూ తమ తమ మండలాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని నూతన ఎంపీటీసీలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దిశానిర్దేశం చేశారు.

## పొదిలిలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం



మార్కాపురం (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ముద్దుల శ్రీనివాసరావు పరిచయ కార్యక్రమంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... మన కూటమి జడ్పీటీసీ అభ్యర్థి శ్రీనివాసరావు ప్రతి ఒక్కరూ కష్టపడి గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకుల ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయం చేసుకొని జడ్పీటీసీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం... అభివృద్ధికి బాటలు వేద్దాం



యర్రగొండపాలెం (చైతన్యరథం): దోర్నాల మండలంలో కూటమి అభ్యర్థులను పరిచయం చేస్తూ, వారికి మద్దతుగా నిలిచి విజయానికి కృషి చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విజ్ఞప్తి చేశారు. దోర్నాల మండలం జడ్పీటీసీ ప్రాదేశిక అభ్యర్థిగా... మార్కాపురం జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందుల రామిరెడ్డిని, దోర్నాల మండల ఏంపీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమని మంతన్న సతీమణి నాగమ్మని, కూటమి తరపున ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేసి, వారి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కూటమి అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటుతో మద్దతు తెలిపాలన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు, మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ఉంటాం : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం): తుపాను కారణంగా విశాఖ ఫిషింగ్ హార్బర్ లో తీవ్రంగా నష్టపోయిన మత్స్యకారులకు అండగా ఉంటామని విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఫిషింగ్ హార్బర్ ప్రాంతాన్ని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి బుధవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. హార్బర్‌లోని మత్స్యకారులతో మాట్లాడి తుపాను కారణంగా జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఐదు బోట్లు సముద్రంలో మునిగిపోగా, మరో బోటు పూర్తిగా దెబ్బతిన్నట్లు బాధిత మత్స్యకారులు వివరించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించిన ఎంపీ.. జరిగిన నష్టాన్ని సంబంధిత మత్స్యశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గ్రామాలను అభివృద్ధి చేశాం... ఆదరించండి



జలదంకి (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు వంటేరు జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక ఎస్సీ కాలనీలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి వంటేరు పద్మావతి, జడ్పీటీసీ అభ్యర్థి వేల్పుల వేణుగోపాల్తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి ఎం.బ్రహ్మారెడ్డి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.రోశిరెడ్డి, టీడీపీ మహిళ మండల అధ్యక్షురాలు వద్దే అనూరాధ తదితరులు ఉన్నారు.

చేశాం! చేస్తున్నాం!!

# కూటమి అభ్యర్థుల గెలుపుతో స్థానిక సంస్థలకు మహర్దశ

**●2024 ఎన్నికలకు మించి మెజార్టీ ఇవ్వాలని కోరుతున్నా... అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా : ఎమ్మెల్యే సోమిరెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం): సైకిల్ గుర్తుపై ఓటేసి అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలవాలని ప్రజలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం తోటపల్లిగూడూరులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఈ మండలంలో 5 వేల ఓట్ల మెజార్టీ వచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతకు మించి మెజార్టీ ఇవ్వాలని ప్రజల్ని కోరారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, అరాచకాలు రాజ్యమేలాయని, ప్రభుత్వ భూములన్నింటిని చెరపట్టారని మండిపడ్డారు. దళితులు, గిరిజనుల పొలాలతో పాటు స్కూళ్లు, ఆలయాల భూములకు రక్షణ లేకుండా చేశారని, ఇన్ని నేరాలు – ఘోరాలకు పాల్పడిన పెద్దమనుషులు ఇప్పుడు మాపై నోర్లు పారేసుకోవడం దుర్మార్గమన్నారు. అలాంటి వారి నోళ్లు మూతపడాలంటే ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని, కూటమి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌గా రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు అందించడం దేశంలోనే ఒక చరిత్ర అని, ఇంట్లో ఎంత బిడ్డలు స్కూలుకు వెళితే అందరికీ తల్లికి వందనం పథకం అమలవుతోందని, స్త్రీశక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దీపం పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయన్నారు. వైసీపీ పాలనలో ఆ నిధులను ఇష్టారాజ్యంగా డైవర్ట్ చేసి పల్లెల అభివృద్ధిని విస్మరించారని, పల్లెల అభివృద్ధికి కేంద్రం ఇచ్చే నిధులను ప్రతి రూపాయిని స్థానిక సంస్థలకే ఖర్చుపెట్టేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాచరణలో ఉన్నారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నేను వ్యవసాయ శాఖ మంత్రిగా జిల్లాలో 70 వేలకు పైగా ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను డీకేటీ పట్టాలుగా మార్చామని, సీఎం నారా చంద్రబాబునాయుడి చేతుల మీదుగా పేదలకు డీకేటీ పట్టాలు అందించామన్నారు. ప్రస్తుతం డీకేటీ పట్టాలతో భూముల విలువ భారీగా పెరిగి పేద కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయని, సర్వేపల్లిలో 7 వేల ఎకరాలకు సంబంధించి డీకేటీ పట్టాలు అందించామని తెలిపారు. గత వైసీపీ పాలనలో వైసీపీ నాయకులు నియోజకవర్గాన్ని దోచుకున్నారని, ఇరిగేషన్ శాఖలో తట్ట మట్టి ఎత్తకుండానే రూ.150 కోట్లకు పైగా బిల్లులు చేసుకుని దోచుకున్నారని అన్నారు. కాలువలు, చెరువులకు షట్టర్లు(చెక్కలు) బిగించకుండానే రూ.7 కోట్లకు పైగా బిల్లులు తెచ్చుకున్నారు. సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో ఎందరో మహానుభావులు శాసనసభ్యులుగా వ్యవహరించి కీర్తిప్రతిష్టలు తెచ్చారు... ఒక్క గోవర్ధన్‌రెడ్డే ఇన్ని దుర్మార్గాలకు పాల్పడ్డాడు. అవినీతి, దుర్మార్గాలు చేసే వారికి గుణపాఠం చెప్పేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో తీర్పు ఇచ్చి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ప్రార్థిస్తున్నాను అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు.

# నెల్లూరు పురపోరులో స్పీడు పెంచిన సైకిల్

**●రోజుకు పది డివిజన్లలో మంత్రి కుటుంబం ప్రచార హోరు**

**●69, 9, 23 డివిజన్లలో బీదా మస్తాన్‌రావుతో కలిసి నారాయణ రోడ్‌షోలు**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో సైకిల్ స్పీడు పెంచింది. రోజుకు పది డివిజన్లను చుట్టేస్తూ మంత్రి పొంగూరు నారాయణ కుటుంబం ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. బుధవారం 69, 9, 23 డివిజన్లలో రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావుతో కలిసి మంత్రి నారాయణ రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మూడు డివిజన్లలోనూ స్థానికుల నుంచి ప్రచారానికి విశేష స్పందన లభించింది. కార్పొరేటర్ అభ్యర్థులు షేక్ షాహీనా, తాళ్లూరి శశికుమార్, కాయల తిరుపతితో పాటు మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్‌ను సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని మంత్రి కోరారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

### వైసీపీ ఆరోపణల్లో పసలేదు

వైసీపీ నేతల ఆరోపణల్లో ఏమాత్రం పసలేదని మంత్రి నారాయణ కౌంటర్ ఇచ్చారు. ఓటమి తప్పదని గ్రహించే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యర్థులపై దుమ్మెత్తిపోయడం, హింసకు పాల్పడటం వైసీపీ నేతల నైజమని విమర్శించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి తాము ఓట్లు అడుగుతున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోందని, అన్ని డివిజన్లలోనూ ఓటర్లు కూటమి వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని పేర్కొన్నారు.

### అభివృద్ధే కూటమి బలం

మంత్రి నారాయణ నెల్లూరు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, పార్కుల రూపురేఖలు మారుస్తూ, బ్యూటిఫికేషన్ పనులతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. రాజధాని నిర్మాణ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ నెల్లూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, నగరానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని, భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మంత్రి నారాయణ బరిలో నిలిపిన అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించబోతున్నారని అన్నారు. మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్ లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్నబ్ తుఫాన్‌పై అధికారులతో ఎమ్మెల్యే యార్లగడ్డ సమీక్ష

గన్నవరం (చైతన్యరథం): ఆర్నబ్ తుఫాను ప్రభావం పై ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు బుధవారం సాయంత్రం సెల్ కాన్ఫరెన్స్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులతో జరిపిన ఈ సమావేశంలో తుఫాన్ నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నవరం నియోజకవర్గంలో తుఫాను ప్రభావం పెద్దగా లేకపోయినప్పటికీ పంటలకు మాత్రం నష్టం వాటిల్లినట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... గురువారం కూడా వర్షాలు కురవచ్చన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరద ముంపు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మురుగు కాలువల్లో అడ్డంకులు తొలగించి వర్షం నీరు సక్రమంగా బయటికి పోయేలా చూడాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. పంట నష్టం వివరాలను నమోదు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా యుద్ధప్రతిపదికన మరమ్మతులు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవటంతోపాటు సురక్షిత త్రాగునీటి పథకాలను క్లోరినేషన్ చేసి, తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. నియోజకవర్గం లో వరద ముంపు లేనప్పటికీ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉంచడంతో పాటు అవసరమైన చోట్ల పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు యార్లగడ్డ సూచించారు.

# కదిరిలో జోరుగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం

**•3,4వ వార్డుల్లో ఇంటింటా పర్యటించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



కదిరి (చైతన్యరథం): కదిరి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పట్టణంలోని 3, 4వ వార్డుల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ, హారతులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజల నుంచి లభించిన ఆత్మీయ ఆదరణతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కదిరి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కదిరి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. నవంబర్ 5వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ అర్షియా భానుతో పాటు 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పోలినేని సుజాతమ్మ, 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొలిమి అమ్మజాన్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విజ్ఞప్తి చేశారు. కదిరి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.

## కూటమి పాలనతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎంపీ పార్థసారథి



అనంతపురం (చైతన్యరథం): పట్టణంలోని రంగస్వామినగర్‌లో అనంతపురం మేయర్ మరియు కార్పొరేటర్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. కూటమి పాలనతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతపురం పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడకశిరలో ఉత్సాహంగా కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం!

**•హాజరైన ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అగళి మండలంలో కూటమి నాయకులు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అగళి మండల కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిని మరియు ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు మాట్లాడుతూ... “మడకశిర నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే నా ధ్యేయం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం మీ వెంటే ఉంటాను. ఈ స్థానిక ఎన్నికల్లో మన కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మన గ్రామాల అభివృద్ధికి బాటలు వేయండి. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరుతున్నాను.” అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**•రాజకీయంగా ముస్లింలను పైకి తెచ్చింది చంద్రబాబు**

**•జగన్ తన హయాంలో ముస్లిం మైనార్టీలను మోసం చేశాడు**



అనంతపురం (చైతన్యరథం): ముస్లిం మైనార్టీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, రాజకీయంగా ముస్లింలను పైకి తీసుకొచ్చిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు వ్యాఖ్యానించారు. అనంతపురం నగరంలో పార్టీ సీనియర్ నాయకులు కెఎం షకీల్ షఫీ ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, మంత్రి సత్యకుమార్‌యాదవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ముస్లిం సమాజానికి మేలు చేకూరే కార్యక్రమాలు కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మాత్రమే నిర్వహించింది. తెలుగుదేశం పార్టీకి ముస్లిం సమాజంతో బలమైన బంధం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రస్తుతం ఏపీలో టీడీపీ పాలనలోనే ముస్లింలు ఎక్కువగా ప్రయోజనం పొందారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారి ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. ఈ సంస్థ ద్వారా ముస్లింలకు ఆర్థిక సహాయం, రుణాలు అలాగే వ్యాపార అవకాశాలు అందించడమనేది తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగింది. హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక పూర్తిగా నిలిపేశారు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి... అన్ని రంగాల్లో మైనార్టీలకు ద్రోహం చేసి వారి అభివృద్ధిని అడ్డుకున్నారు. షాదీఖానాలు నిలిపివేశారు. మసీదు నిర్మాణాలకూ.. బ్రేకులు వేసిన జగన్‌రెడ్డి. 2025 – 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.5,434 కోట్లు కేటాయించింది. ఇది గత ఏడాది కన్నా రూ.1058 కోట్లు ఎక్కువ. మైనార్టీ సబ్ ప్లాన్‌కు రూ.2,512 కోట్లు కేటాయించాం. పీఎం జన్ వికాస్ కోసం రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.173.57 కోట్లు కేటాయించి అమలుచేశాం. ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు, ఇమామ్, మౌజమ్‌ల వేతనాలకు రూ.90 కోట్లు, హజ్ యాత్రికులకు రూ.14 కోట్లు, ఉర్దూ అకాడమికి రూ.10.8కోట్లు కేటాయించాం. ఇమామ్ మౌజమ్‌లకు వేతనం బకాయిలు రూ.45కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి వారందరికీ అందివ్వడం జరిగిందన్నారు.

# ఏకగ్రీవాలు సాధించిన ఎంపీటీసీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందనలు

**•ఎమ్మెల్యే సునీతను కలిసిన కుంటిమద్ది, ముట్టాల, సింగంపల్లి ఎంపీటీసీలు**

**•ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ఎంపీటీసీలు**

**•ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి శ్రమించాలని సూచన**



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం ఏకగ్రీవ విజయాల పరంపర కొనసాగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వివిధ మండలాల ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎంపీటీసీలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రామగిరి మండలం కుంటిమద్ది ఎంపీటీసీ మజ్జిగ సుకన్య, ఆత్మకూరు మండలం ముట్టాల ఎంపీటీసీ గీతారాణి, సింగంపల్లి ఎంపీటీసీ గోవింద్ నాయక్‌లు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు. తమ ఏకగ్రీవ విజయానికి సహకరించినందుకు, తమపై నమ్మకం ఉంచినందుకు అభ్యర్థులు, నాయకులు ఎమ్మెల్యే సునీతకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నికైన మజ్జిగ సుకన్య, గీతారాణి, మరియు గోవింద్ నాయక్‌లను శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 24కు పైగా ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవం చేసుకోవడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పారదర్శక పాలన అందించే విధంగా చూడాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి

**•గోరంట్ల మండల జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో మంత్రి సవిత సమీక్ష**



గోరంట్ల (చైతన్యరథం): పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండల కేంద్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులు, మండల కూటమి ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల విజయావకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... కూటమి పొత్తుల్లో భాగంగా గోరంట్ల మండల జడ్పీటీసీ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించామని, గోరంట్ల 4వ ఎంపీటీసీ స్థానాన్ని బీజేపీకి, మిగిలిన 21 ఎంపీటీసీ స్థానాలను తెలుగుదేశంపార్టీకి కేటాయించినట్లు తెలిపారు. కూటమి అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేస్తూ, నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ప్రజల్లోకి వెళ్లాలని మంత్రి సూచించారు. సమష్టి కృషితో అన్ని మెజార్టీ అభ్యర్థుల విజయాన్ని చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో గోరంట్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

### వైసీపీకి షాక్ టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి

పెనుకొండ మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్, ప్రస్తుత కౌన్సిలర్ అభ్యర్థి గణేష్ మరియు మాజీ ఎంపీటీసీ మురళి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పెనుకొండలోని మంత్రి సవితమ్మ క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి సవితమ్మ సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



అనంతపురం (చైతన్యరథం): నగరంలోని 17వ డివిజన్ సూర్యనగర్ సర్కిల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. కూటమి తరపున జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి భవాని రవికుమార్, బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబుకి తమ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలను కోరారు. కూటమి అభ్యర్థుల విజయంతో అనంతపురం నగర అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొంటూ, జనసేన అభ్యర్థికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



## లాస్ ఏంజెల్స్ మేయర్ బరిలో ఎన్నారై నిత్యా రామన్

**లాస్ ఏంజెల్స్:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్ మేయర్ పదవి కోసం ఎన్నారై నిత్యా రామన్ పోటీపడుతున్నారు. స్థానికంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, ప్రజా భద్రత, ఉద్యోగాలు, పర్యావరణం వంటి అంశాలతో పాటు స్థానిక సమస్యలను లేవనెత్తుతూ ఆమె ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తున్నారు. కేరళలో 1981లో జన్మించిన నిత్యా రామన్ ఆరేళ్ల వయసులోనే తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. బోస్టన్‌లో పెరిగిన ఆమె హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఆ తర్వాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు. ఆమె భర్త వాలీ చంద్రశేఖరన్ స్థానికంగా పేరుగాంచిన టెలివిజన్ రచయిత, ప్రొడ్యూసర్. 2013లో లాస్ ఏంజెల్స్‌కు వెళ్లిన ఈ దంపతులు అక్కడే స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భారత్‌తో పాటు హాలీవుడ్‌లో అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి నిత్యా రామన్ పని చేశారు.

## ఉత్తర అమెరికాలో ఏపీ పెట్టుబడుల ప్రధాన సమన్వయకర్తగా సతీష్

**డల్లాస్:** ఉత్తర అమెరికాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్టుబడుల ప్రధాన సమన్వయకర్తగా నియమితులైన ఫ్రిస్కోకు చెందిన ప్రముఖ ప్రవాసాంధ్రుడు, ఐటీ ప్రముఖుడు సతీష్ మండువ అభినందన సభ డల్లాస్‌లో ఘనంగా జరిగింది. అమెరికాలోని పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమెరికా–ఆంధ్రప్రదేశ్ మధ్య పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలను మరింత పెంపొందించేందుకు తమ పూర్తి మద్దతును వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ మండువ మాట్లాడుతూ... అమెరికాలోని ప్రముఖ కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌లో లభించే పెట్టుబడి అవకాశాలతో అనుసంధానించడమే తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖపట్నంలో గూగుల్ ప్రతిపాదించిన ఏఐ & డేటా సెంటర్ ప్రాజెక్ట్, అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలను



విపరీతంగా పెంచుతున్నాయని ఆయన వివరించారు. టెక్నాలజీ, ఇంధన, తయారీ (మాన్యుఫ్యాక్చరింగ్), వైద్యం, విద్యా రంగాల్లో అమెరికా సంస్థలతో భాగస్వామ్యాలను విశేషంగా ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ప్రక్రియను ప్రారంభించిన పలువురు ఇన్వెస్టర్లు తమ అనుభవాలను ఈ వేదికపై పంచుకోగా, మరికొందరు పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తనకు తోడుగా ఉండే సలహాదారులైన పాటిబండ్ల అనిల్, నక్కా కిశోర్, కృష్ణకుమార్, గోనుగుంట్ల నీలిమ, నన్నపనేని సతీష్‌లను సభకు సతీష్ పరిచయం చేశారు. 'ఇంటెల్లిసాఫ్ట్ టెక్నాలజీస్' సీఈవోగా, ఐటీ సర్వీసెస్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడిగా 2వేలకు పైగా ఐటీ కంపెనీలకు సేవలు అందించిన అనుభవంతో, అమెరికా–ఆంధ్రప్రదేశ్ మధ్య పెట్టుబడులు, పరిశోధన, విద్యా రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని సతీష్ స్పష్టం చేశారు. సభలో అశోక్ మాగో జీ, నీతి ఖైతాన్, డాక్టర్ రాజు కోసూరి, గనపురం మహేందర్, మైని సునీల్, డాక్టర్ ఉషా పేరి, జూపూడి సంజయ్, కృష్ణ కొరాడ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## లండన్‌లో బతుకమ్మ, దసరా వేడుకలు



**లండన్:** లండన్‌లోని క్రొయ్డన్ ప్రాంతంలో క్రొయ్డన్ తెలుగు అసోసియేషన్' (CTA) ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక రిడిల్స్‌డౌన్ కాలేజియేట్‌లో జరిగిన కార్యక్రమానికి లండన్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగువారు హాజరై సందడి చేశారు. పట్టు చీరలు, వోణీలు ధరించిన తెలుగు మహిళలు, యువతులు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూలతో రంగురంగులుగా అలంకరించిన బతుకమ్మలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గౌరీదేవికి, ప్రకృతి మాతకు సమర్పణగా అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో అలరించారు. దీంతో ప్రాంగణమంతా పండగ శోభ సంతరించుకుంది. అనంతరం వేడుకలకు హాజరైన వారందరికీ రుచికరమైన తెలుగు వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేశారు. సీటీఏ 2026 కమిటీ సభ్యులు సాయిప్రకాష్, వెంకట్, ప్రవీణ్, మట్టారెడ్డి, చిరంజీవి, శాంతిలతో పాటు అనేక మంది వాలంటీర్లు అంకితభావంతో, సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. కేపీ గ్రూప్స్, మాక్స్‌వెల్త్ ఫైనాన్షియల్, అన్నపూర్ణ రైస్, సుక్రోజ్ కన్‌స్ట్రక్షన్స్, ఆభరణ సిల్క్స్, క్రిస్పీ దోస, గ్రీన్ ఆపిల్, ప్రిష్కర్ బ్లైండ్స్‌తో పాటు ఇతర సంస్థలు ప్రధాన స్పాన్సర్లుగా వ్యవహరించాయి.





## వైభవంగా ఏకాదశావధానము

### సాహితీప్రియులను రంజింపజేసిన అవధాని నేమాని లక్ష్మీ నరసింహ సోమయాజులు

### డల్లాస్‌లో 'నెల నెలా తెలుగు వెన్నెల' 19వ వార్షికోత్సవం

**టెక్సాస్:** ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) నలభై వసంతాల మధుర స్మృతుల పున:స్సమాగమ వేళ... డల్లాస్ టెక్సాస్‌లోని ఫ్రిస్కో ఫ్లయర్స్ ఈవెంట్ సెంటర్లో 'నెల నెలా తెలుగు వెన్నెల' తెలుగు సాహిత్య వేదిక 19వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. 'సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం' హిందీ, తెలుగు భాషల మేలు కలయికతో ప్రేక్షకులను అలరించింది. ప్రధాన ఆకర్షణగా నిలిచిన 'ఏకాదశావధానము' సాహితీ ప్రియులను మంత్రముగ్ధులను చేసింది. ప్రొఫెసర్ పుదూరు జగదీశ్వరన్ సమర్థవంతమైన అధ్యక్షులుగా పాల్గొని అవధాన నిర్వహణ ప్రక్రియను తెలియ జేయగా ప్రసిద్ధ అవధాని 'అవధాని వేదండ్ర' 'ప్రవాసాంధ్ర ప్రభాకర' నేమాని లక్ష్మీ నరసింహ సోమయాజులు ఏకాదశ అవధానాన్ని ప్రతిభావం తంగా నిర్వహించారు. పృచ్ఛకులుగా ప్రముఖ సాహితీవేత్తలు, ప్రముఖులు పాలుపంచుకున్నారు.

ప్రొఫెసర్ పుదూరు జగదీశ్వరన్: (అధ్యక్షులు–అవధాన నిర్వహణ–ప్రక్రియ), డాక్టర్ జంధ్యాల జయకృష్ణ బాపూజీ (నిషిద్ధాక్షరి), సురేష్ కాజా (సమస్య), డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి (దత్తపది), డాక్టర్ ఆంజనేయులు తాళ్లూరి (న్యస్తాక్షరి), సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ (వర్ణన), దయాకర్ మాడ (అప్రస్తుత ప్రసంగం), చిన్నసత్యం వీర్నపు (వాసరా గణనం), డాక్టర్ మామిళ్ళ లోకనాథం (ఛందోభాషణము), లెనిన్ వేముల (పురాణ పఠనం), డాక్టర్ తోటకూర ప్రసాద్ (హిందీ వర్ణన), మహేష్ ఆదిభట్ల (హిందీ వర్ణన)

పృచ్ఛకులు విసిరిన వివిధ కఠినమైన సమస్యలను, సవాళ్లను అవధాని నేమాని తన అద్భుతమైన ధారణాశక్తితో తెలుగు, హిందీ భాషలను అవలీలగా సమ్మిళితం చేసి చమత్కార భరితమైన పద్య పూరణలతో సమర్థవంతంగా పరిష్కరించి సభను రంజింపజేశారు. అవధాని నేమాని లక్ష్మీ నరసింహ సోమయాజులును ప్రశంసిస్తూ టాంటెక్స్ సంస్థ సమర్పించిన సన్మాన ప్రశంసాపత్రాన్ని అందించి ఘనంగా సన్మానించడంతో పాటు పదకొండుమంది పృచ్ఛకులను కూడా సన్మానించారు. తెలుగు భాష రక్షణకు, సాహిత్య వికాసానికి టాంటెక్స్ చేస్తున్న కృషిని లక్ష్మీ నరసింహ సోమయాజులు కొనియాడారు. నిర్వాహకులు, వాలంటీర్ల అంకితభావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నవీన్ గొడవర్తి, పవన్ నర్రా, కమలాకర్ దేవరకొండలకు ప్రశంసాపత్రాలను అందచేసిన సంస్థ ప్రస్తుత అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి, ఉత్తరాధ్యక్షులు ఉదయ్ నిడిగంటి, ఉపాధ్యక్షులు సునీల్ సూరపురాజు, సమన్వయకర్త దయాకర్ మాడ, సంస్థను ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న పోషకులకు, టాంటెక్స్ పాలకమండలి సభ్యులకు, సాహితీప్రియులకు ధన్యవాదాలు తెలపడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# నిరంతర ప్రక్రియగా ఓటర్ల జాబితా సవరణ

## ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు కీలక ఆదేశం



ఢిల్లీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, వివరాల మార్పులకు సంబంధించిన దరఖాస్తులను నిరంతరం స్వీకరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, కేవలం దరఖాస్తు పత్రం సమర్పించలేదనే కారణంతో ఓటర్ల పేర్ల తొలగింపు సరికాదని పేర్కొంది. ఫారం-6, ఫారం-8 దరఖాస్తులకు కఠిన గడువులు పెట్టొద్దని, ఎప్పుడైనా స్వీకరించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మహానగరాల్లో నివసించే వలస కార్మికులు, కూలీల జీవన విధానాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లే వారికి నిర్దిష్ట గడువుల్లో పత్రాలు సమర్పించడం కష్టమయ్యే అవకాశముందని, ఇలాంటి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేసింది. 'లాజికల్ డిస్క్రిపెన్సీ' కేటగిరీ చట్టబద్ధతను భవిష్యత్తులో పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నాయనే కారణంతో తీసుకునే చర్యలు న్యాయపరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొంది. ఓటు హక్కు ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ, అర్హులైన పౌరులు ఓటర్ల జాబితాలో చోటు పొందేందుకు తగిన అవకాశాలు కల్పించాలని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.



# రాజ్యసభ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా హర్దీప్ సింగ్ పురి

కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ రాజీనామాతో జరుగుతున్న రాజ్యసభ ఉప ఎన్నికలో మధ్యప్రదేశ్ నుంచి హర్దీప్ సింగ్ పురి బరిలోకి దిగారు. ఈ మేరకు బీజేపీ ఆయన పేరును ప్రకటించింది. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో బీజేపీకి 8 మంది రాజ్యసభ ఎంపీలు ఉండగా కాంగ్రెస్‌కు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఎల్ మురుగన్ రాజీనామా నేపథ్యంలో ఈ ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 12 ఎన్నిక జరగనుంది. నామినేషన్ దాఖలుకు నవంబర్ 2 చివరి తేదీగా కాగా నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 5. నవంబర్ 16 కల్లా ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉంది. పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచార ప్రసార శాఖ సహాయమంత్రిగా ఉన్న ఎల్ మురుగన్ అక్టోబర్ 14న మంత్రి మండలి నుంచి తప్పుకోవడంతో పాటు రాజ్యసభ ఎంపీగా కూడా రాజీనామా చేశారు. వాస్తవానికి ఆయన పదవీకాలం 2030 ఏప్రిల్ 2న ముగియాల్సి ఉండగా అంతకంటే ముందే ఆయన తప్పుకున్నారు. తమిళనాడులో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తప్పుకుంటున్నట్టు అప్పట్లో ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీనే అధికారంలో ఉండటంతో హర్దీప్ సింగ్ పురి ఎన్నిక నల్లేరు మీద నడకే అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ప్రస్తుతం హర్దీప్ సింగ్ పురి పెట్రోలియం సహజవాయువు శాఖ మంత్రిగా ఉన్న విషయం తెలిసిందే. 1974 బ్యాచ్ ఐఎఎస్ అధికారి హర్దీప్ సింగ్ పురి 2014లో బీజేపీలో చేరారు. 2020 నవంబర్‌లో యూపీ నుంచి బీజేపీ తరపున రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

## చెప్పింది. డీఏ, డీఆర్ పెంచాలని కేబినెట్ నిర్ణయం



ప్రధాని మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేబినెట్ శుభవార్త చెప్పింది. డీఏ, డీఆర్ పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీంతో 60 శాతం నుంచి 63 శాతానికి డీఏ, డీఆర్ పెరగనున్నాయి. ఈ పెంపు 2026 జూలై 1 నుంచి వర్తించనుందని కేబినెట్ తెలిపింది. 6వ వేతన సంఘం పరిధిలోని వారికి డీఏ/డీఆర్ 262 శాతం నుంచి 269 శాతానికి పెంచుతున్నట్టు వివరించింది. 5వ వేతన సంఘం పరిధిలోని వారికి 483 శాతం నుంచి 497 శాతానికి పెంచినట్టు చెప్పింది. ఈ నిర్ణయంతో 48 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. మరోవైపు కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ.10,016 కోట్ల అదనపు భారం పడనుంది.

### కంటైనర్ తయారీ రంగానికి ప్రోత్సాహం

దేశీయ కంటైనర్ తయారీ పరిశ్రమ బలోపేతమయ్యే దిశగా కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఈ రంగం అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక పథకాన్ని రూపొందించింది. వచ్చే 13 ఏళ్ల పాటు ఈ కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం అమలు కానుంది. ఇందులో భాగంగా కంటైనర్ తయారీ సంస్థలకు రుణాలపై వడ్డీ రాయితీలు, తయారీ యూనిట్లకు భూమి లీజులో రాయితీలు కేంద్రం ఇవ్వనుంది. అలాగే తయారీ సంస్థలకు నిర్వహణ వ్యయాల కింద ఆర్థిక సహాయమూ అందించనుంది. దేశీయ తయారీ యూనిట్లలో స్థానిక ఉత్పత్తుల వినియోగం పెంపునకు చర్యలూ తీసుకోనుంది.

### క్రీడా వస్తువుల తయారీకి ఊతం

భారతదేశాన్ని ప్రపంచ స్థాయి క్రీడా వస్తువుల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కేంద్రం కీలక అడుగు వేయనుంది. ఇందుకోసం ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ తయారీ పథకానికి రూ.1,856 కోట్ల నిధులు కేటాయించింది. దేశంలో 300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నాలుగు క్రీడా వస్తువుల తయారీ జోన్లు ఏర్పాటు చేయనుంది. అర్హత కలిగిన ప్రధాన పెట్టుబడిదారులకు 20 శాతం మూలధన వ్యయ ప్రోత్సాహకం అందించాలని కేంద్రం భావిస్తోంది. రూ.10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే తయారీదారులకు 15 శాతం వరకు ప్రోత్సాహకాలు అందించేందుకూ సిద్ధమైంది. అర్హత కలిగిన స్పోర్ట్స్ స్టార్టప్‌లకు రూ.20 లక్షల వరకు గ్రాంట్లు ఇవ్వనుంది.

### గ్రామ పంచాయతీల బలోపేతానికి కొత్త పథకం

కేబినెట్ సమావేశ సందర్భంగా ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజనకు ఆమోదం లభించింది. ఐదేళ్లలో రూ.7,395 కోట్ల వ్యయంతో దీన్ని అమలు చేయాలని కేంద్రం సంకల్పించింది.

తద్వారా దేశవ్యాప్తంగా 2.78 లక్షలకు పైగా గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తోంది. ఈ పథకంతో 32 లక్షల మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రత్యక్ష ప్రయోజనం ఉండనుంది. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యమిచ్చేలా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

# డిజిటల్ జనాభా లెక్కల్లో ఓబీసీ కులాల నమోదు

## సర్వోన్నత న్యాయస్థానం కీలక సూచనలు



2027లో నిర్వహించనున్న డిజిటల్ జనాభా లెక్కల ఫారమ్‌లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) కులాల నమోదు కోసం ప్రత్యేకంగా 'డ్రాప్-డౌన్ మెనూ'ను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈ రోజు కీలక సూచనలు చేసింది.డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు సేకరించే సమయంలో ఓబీసీ కులాల పేర్లు స్పష్టంగా నమోదయ్యేలా డిజిటల్ ఫారమ్‌లో ఒక ప్రత్యేక 'డ్రాప్, డౌన్ మెనూ'ను చేర్చాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. జనాభా లెక్కల విధాన రూపకల్పన, డిజిటల్ ఫార్మాట్‌ను నిర్ణయించడం అనేది పూర్తిగా సంబంధిత జనాభా లెక్కల అధికారుల పరిధిలోని అంశమని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ అంశంపై నేరుగా సెన్సస్ అధికారులకే వినతిపత్రం సమర్పించాలని పిటిషనర్‌కు కోర్టు సూచించింది. డిజిటల్ జనాభా లెక్కల్లో ఓబీసీల వివరాల నమోదుకు సాంకేతికంగా ఎలాంటి విధానం ఉండాలనేది న్యాయస్థానాల పరిధి కాదని, సంబంధిత అధికారులే దీనిపై నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.



# టాటా గ్రూప్‌పై రాహుల్ వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి నిర్మల భారీ కౌంటర్

## విద్వేషాన్ని వ్యాప్తి చేయొద్దని హితవు



టాటా గ్రూప్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా స్పందించారు. విద్వేషాన్ని వ్యాప్తి చేయొద్దని రాహుల్ గాంధీకి హితవు పలికారు. టాటా సంస్థకు సంబంధించిన వివాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. టాటా గ్రూప్‌లో చోటుచేసుకున్న పరిణామాలపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను బహిరంగంగా వెల్లడించాలని, భారతీయ వ్యాపార సంస్థలు రాజకీయ నాయకుల చేతుల్లో ఆటవస్తువులుగా మారకూడదని వ్యాఖ్యానించారు. 'టాటా గ్రూప్‌ను ఉద్దేశపూర్వకంగా నాశనం చేస్తున్నారు. భారత వ్యాపారం మోదీ, షాల ఆటవస్తువు కాదు. మీకు ధైర్యం లేదు. మాకు ఉంది. మేము న్యాయం జరిగేలా చూస్తాము' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై నిర్మలా సీతారామన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ తీరును తప్పుబట్టారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. టాటా గ్రూప్‌నకు చెందిన టాటా సన్స్ సంస్థలో నాయకత్వానికి సంబంధించిన అంశాలు చర్చకు దారితీశాయి. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్ పునర్నియామక ప్రక్రియపై టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ పాలన, నిర్ణయాల ప్రక్రియపై చర్చ మొదలైంది. ఈ వివాదాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. రాహుల్ విమర్శలను నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు.

# స్పెయిన్‌లో ఘోర ప్రమాదం

## రెండు హైస్పీడు రైళ్లు ఢీ : 46 మంది దుర్మరణం



స్పెయిన్‌లో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. రెండు హైస్పీడు రైళ్లు ఢీకొనడంతో 46 మంది దుర్మరణం చెందినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయంలో అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో టొలీడో ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం సంభవించింది. ఓ రైలు అదుపు తప్పి పక్కనే వెళుతున్న మరో రైలును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో మాడ్రిడ్, ఆండలూసియా మధ్య రైలు సర్వీసులను నిలిపివేశారు. ఈ ఘటనపై స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ స్పందించారు. ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. అత్యవసర బృందాలు బాధితులకు సాయం అందిస్తున్నాయని చెప్పారు. బాధితులకు తక్షణ సాయం అందించేందుకు సమీపంలోని ఓ స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు టొలీడో నగర మేయర్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో దక్షిణ స్పెయిన్‌లో జరిగిన ఓ రైలు ప్రమాదంలో 45 మంది మృతి చెందారు. పట్టాలు తప్పిన ఓ రైలు ఎదురుగా వస్తున్న మరో రైలును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఐరోపాలో అత్యంత విస్తృతమైన రైల్ నెట్‌వర్క్ ఉన్న స్పెయిన్‌లో ఈ ప్రమాదం వెనుకలకలానికి దారి తీసింది. ఇక 2013లో జరిగిన ఓ రైలు ప్రమాదంలో ఏకంగా 80 మంది కన్నుమూశారు.



## బ్రెజిల్ ఎన్నికల్లో..
# ట్రంప్ మద్దతుదారు ఓటమి!

## యూఎస్‌కు ఫ్లేవియో బొల్సనారో పరార్!

బ్రెజిల్ ఎన్నికల్లో ట్రంప్ మద్దతుదారు ఫ్లేవియో బొల్సనారో ఎదురుదెబ్బ తిన్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆ దేశ అధ్యక్షపదవికి పోటీపడిన ఆయన ఓటమి పాలయ్యారు. మరోవైపు అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలు ఉండడంతో ఫ్లేవియో బొల్సనారోపై విచారణ సాగుతోంది. బ్రెజిల్ విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లవద్దని అక్కడి కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబంతో పాటు అమెరికాకు పారిపోయారు. ఈ విషయాన్ని అగ్ర రాజ్యానికి చెందిన పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుతం బొల్సనారో దక్షిణ ఫ్లోరిడాలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన పాస్‌పోర్ట్‌తో సహా అన్ని పత్రాలను బ్రెజిల్ అధికారులు రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బ్రెజిల్ ఎన్నికల్లో విజయం సాధించిన వామపక్ష లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వా, బొల్సనారోపై మండిపడ్డారు. ఓటమి తరువాత విదేశాలకు పారిపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

# అయిదేళ్ల యుద్ధానికి త్వరలో చరమగీతం

## రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు ప్రారంభం : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి



రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. ఈ చర్చల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య 5 సంవత్సరాలుగా సాగుతున్న యుద్ధానికి ఎండ్ కార్డ్ వేయడానికి ట్రంప్ ప్రభుత్వం నిరంతరంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ చర్చల ద్వారా పురోగతి సాధిస్తామని అమెరికా అధ్యక్షుడు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా నవంబర్‌లో ఉక్రెయిన్, రష్యా, అమెరికాల మధ్య త్రైపాక్షిక శాంతి చర్చలు ప్రారంభమవుతాయని జెలెన్‌స్కీ గత ఆదివారం వెల్లడించారు. యుద్ధాన్ని ముగించి శాంతిని నెలకొల్పడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2022లో మొదలైన రష్యా ఉక్రెయిన్ వార్ వేలాదిమందిని బలి తీసుకుంది. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన ట్రంప్ 24 గంటల్లో ఈ యుద్ధాన్ని ముగిస్తానని హామీ ఇచ్చారు. అయితే ఈ మాట ఇచ్చి సంవత్సర కాలం గడిచినా యుద్ధం ఆగలేదు. మరోవైపు అతి త్వరలో జరిగే శాంతి చర్చలు ఫలిస్తాయని అమెరికా అధ్యక్షుడు నొక్కిచెబుతున్నారు.

# 'సైనిక బ్లాక్‌మెయిల్'తో కాల్పుల విరమణ అసాధ్యం

## హౌతీలకు, సౌదీ స్పష్టీకరణ



సౌదీ అరేబియా భూభాగం, ఆయిల్ మౌలిక వసతులపై యెమెన్‌కు చెందిన హౌతీ బలగాల దాడులను అరికట్టడానికి, ఇరాన్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కోసం సౌదీ అరేబియా హౌతీలకు 1 బిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు రూ. 8,300 కోట్లు) ఆఫర్ చేసినట్లు ఇజ్రాయెల్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఉద్రిక్తతలు తగ్గించేందుకు సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లి ఇరాన్ అధ్యక్షుడితోపాటు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ మీడియా కథనం ప్రకారం, రక్షణ మంత్రి తాను వచ్చిన సైనిక విమానంలోనే బిలియన్ల నిధులను టెహ్రాన్‌కు తీసుకొచ్చారని సమాచారం. అయితే సౌదీ అధికారులు ఈ నగదు రవాణా వార్తలను ధ్రువీకరించలేదు. ఈ దౌత్య చర్చల్లో టర్కీ నిఘా విభాగం అధిపతి ఇబ్రహీం కాలిన్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, సీనియర్ అధికారులు పాల్గొన్నారని నివేదిక వెల్లడించింది. ఇటీవల సౌదీ విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై హౌతీల క్షిపణి/డ్రోన్ దాడులు పెరగడం, అలాగే హార్ముజ్ జలసంధిలో ట్యాంకర్లపై ఇరాన్ దాడులతో సౌదీ తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. మూడేళ్ల క్రితం కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం హౌతీ పాలనలోని ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, సివిల్ మౌలిక వసతుల పునర్నిర్మాణానికి సౌదీ ఆర్థిక సహాయం అందించాల్సి ఉంది. సౌదీ దీనికి వెనుకాడటంతోనే తాము మళ్లీ దాడులు ప్రారంభించామని హౌతీలు చెబుతున్నారు. ఉద్రిక్తతలు తగ్గించడం, ఖతార్, పాకిస్థాన్ చేస్తున్న మధ్యవర్తిత్వ యత్నాలకు మద్దతు ఇవ్వడంలో భాగంగానే 'మెక్కా జాయింట్ డిఫెన్స్ అలయన్స్' ప్రతినిధులతో కలిసి రక్షణ మంత్రి టెహ్రాన్ వెళ్లారని సౌదీ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే, 'సైనిక బ్లాక్‌మెయిల్' ద్వారా రుద్దే ఎలాంటి సీజ్‌ఫైర్‌ను అంగీకరించబోమని సౌదీ పేర్కొంది. యెమెన్ అధికారిక ప్రభుత్వం నుంచి స్వాధీనం చేసుకున్న భూభాగాలను హౌతీలు తిరిగి ఇచ్చేంత వరకు ఎలాంటి నిధులు బదిలీ చేయబోమని స్పష్టం చేసింది.



# ప్రభుత్వ ఉద్యోగుల మెడపై ఏఐ కత్తి

## పొదుపు చర్యల నెపంతో నెదర్‌లాండ్స్‌లో 25 వేల మందిఉద్వాసనకు రంగం సిద్ధం

ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న నెదర్‌లాండ్స్ ప్రభుత్వం కూడా ఏఐ బాటపట్టింది. రాబోయే కొన్నేళ్లలో సుమారు 25 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్ని తొలగించి వారి బాధ్యతలను ఏఐకి అప్పగించేందుకు నిర్ణయించింది. కట్టుతప్పుతున్న ప్రభుత్వ ఖర్చులకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 2027 నాటికి ఏటా 900 మిలియన్ యూరోల పొదుపును లక్ష్యంగా పెట్టుకుంది. 2035 నాటికి ఏటా 3.5 బిలియన్ డాలర్లు ఆదా చేసుకోవాలని అనుకుంటోంది. ఇందులో భాగంగా ఉద్యోగుల సంఖ్యను కుదించేందుకు నిర్ణయించింది. ప్రస్తుతం అక్కడి ప్రభుత్వంలో 1.6 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. 2018 తరువాత వీరి సంఖ్య 41 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో కఠిన నిర్ణయాలకు సిద్ధమేనని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ఉద్యోగుల స్థానంలో ఏఐ వినియోగంతో ప్రభుత్వ కార్యకలాపాల్లో ఉత్పాదకతను 20 శాతం మేర పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా ఓ ప్రణాళికను మంత్రివర్గం వచ్చే ఏడాది పార్లమెంటు ముందుకు తీసుకురానుంది. ఈ దిశగా వివిధ శాఖల్లోని ఐటీ మౌలిక వసతులను ఏకీకృతం చేసేందుకు నిర్ణయించింది. పాలనను సులభతరం చేసేందుకు ఏటా 500 రకాల వృథ నిబంధనలను కూడా వదిలించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపై కొత్త ఉద్యోగులను నియమించుకునే ముందు ఏఐతో పని జరుగుతుందా లేదా అని పరిశీలించే నియామకాలు చేపట్టనుంది. దేశానికి కీలకమైన పోలీసింగ్, డిఫెన్స్ విభాగాల్లో కోతలు ఉండవని తెలుస్తోంది. ఇతర విభాగాల్లో మాత్రం 45 నుంచి 60 శాతం వరకూ కోతలు ఉండే అవకాశం ఉంది. వాస్తవానికి డచ్ ప్రభుత్వ బడ్జెట్ లోటు 1.8 శాతం. యావత్ ఐరోపాలో ఇదే అత్యంత కనిష్టం. అయినప్పటికీ డబ్బు విషయంలో ముందుజాగ్రత్త చర్యగా ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

# వడోదరలో స్పిన్నర్ వైష్ణవీశర్మ విశ్వరూపం

## పాపులర్ డైలాగ్ ప్రోత్సాహంతో జింబాబ్వేపై చివరి వన్డేలోనూ చిరస్మరణీయ విజయం.. !





వడోదర వేదికగా జింబాబ్వే మహిళా జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో వికెట్ కీపర్ యస్తికా భాటియా చెప్పిన ఓ బాలీవుడ్ సినిమా డైలాగ్ వికెట్ స్టంప్స్‌లో రికార్డైంది.

దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. జింబాబ్వే బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతున్న ఎడమచేతి వాటం స్పిన్నర్ వైష్ణవి శర్మను ఉత్సాహపరిచేందుకు యస్తికా బాలీవుడ్ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్ 2' లోని పాపులర్ డైలాగ్‌ను ఉపయోగించింది. 'వైషు.. సబ్ కా బాదల్ లేనా హై.. బాప్ కా, దాదా కా, భాయ్ కా(అందరి ప్రతీకారం తీర్చుకోవాలి.. తండ్రిది, తాతది, అన్నది)' అంటూ స్టంప్స్ వెనుక నుంచి భాటియా వ్యాఖ్యానించింది. ఆమె చెప్పిన ఈ డైలాగ్ మైదానంలో నవ్వులు పూయించడంతో పాటు, బౌలర్లో జోష్ నింపాయి. యస్తికా మాటలకు తగినట్లుగానే 20 ఏళ్ల యువ స్పిన్నర్ వైష్ణవి శర్మ అద్భుత బౌలింగ్‌తో చెలరేగింది. జింబాబ్వే బ్యాటర్లను తన మాయాజాలంతో బోల్తా కొట్టించి కేవలం 39 పరుగులే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టింది. వన్డేల్లో వైష్ణవికి ఇదే తొలి ఐదు వికెట్ల ప్రదర్శన కావడం విశేషం. ఆమె దెబ్బకు జింబాబ్వే జట్టు కేవలం 131 పరుగులకే కుప్పకూలింది. రెండో వన్డేలోనూ నాలుగు వికెట్లు తీసి రాణించిన వైష్ణవి, ఈ చివరి మ్యాచ్‌లోనూ తన జోరును కొనసాగించి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. 'గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్ 2'లో ఫైజల్ పాత్రలో నటించిన నవాజుద్దీన్ సిద్ధిఖీ.. ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన తన తండ్రి, తాత, సోదరుడికి ప్రతీకారం తీర్చుకుంటానని ఈ డైలాగ్ చెబుతాడు.

# పాక్ గడ్డపై చరిత్ర సృష్టించిన శ్రీలంక బౌలర్

## ముక్కోణపు సిరీస్‌లో 8 వికెట్ల తేడాతో విజయం.. రికార్డు బద్దలు కొట్టిన దిల్షాన్



ముక్కోణపు సిరీస్‌లో భాగంగా లాహోర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో శ్రీలంక పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. ఈ విజయంతో శ్రీలంక ఈ సిరీస్ ఫైనల్‌కు అర్హత సాధించింది. శనివారం పాకిస్థాన్‌తో శ్రీలంక ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. లాహోర్ మ్యాచ్‌లో శ్రీలంక బౌలర్ దిల్షాన్ మదుషంక చరిత్ర సృష్టించాడు. పాకిస్థాన్ గడ్డ మీద అదే జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన పేసర్‌గా రికార్డు సాధించాడు. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 25.3 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌటైంది. స్వదేశంలో పాక్‌కు ఇది రెండో అత్యల్ప వన్డే స్కోరు కావడం గమనార్హం. బాబర్ ఆజమ్ 29 పరుగులతో టాప్ స్కోరర్ నిలిచాడు. లంక బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దిల్షాన్ మదుషంక 34 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దిల్షాన్.. పాక్ బ్యాటర్లు ఫఖర్ జమాన్ (5), సాద్ బేగ్ (5), అరాఫత్ మిన్హాస్ (10), కెప్టెన్ షాహీన్ అఫ్రిది (15), హ్యారిస్ రవూఫ్ (1) వికెట్లు కూల్చాడు. పాక్ గడ్డ మీద ఐసీసీ సభ్యదేశాలకు చెందిన ఏ పేసర్‌కు అయినా ఇవే(5-34) అత్యుత్తమ గణాంకాలు కావడం విశేషం. ఈ క్రమంలో న్యూజిలాండ్ పేసర్ క్రిస్ హారిస్ పేరిట ఉన్న 30 ఏళ్ల రికార్డును దిల్షాన్ బద్దలు కొట్టాడు. 1996లో కివీస్ బౌలర్ హారిస్ 42 పరుగులు ఇచ్చి.. ఐదు వికెట్లు తీశాడు.

# త్రిస్వర్ణ పతక విజేత నీరజ్ యాదవ్ ఆత్మహత్య

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇండియన్ పారా అథ్లెటిక్స్ కోచ్ ఎస్ సత్యనారాయణ



పారా ఏషియన్ క్రీడల్లో మూడు సార్లు స్వర్ణ పతకం సాధించిన నీరజ్ యాదవ్ (42) ఇక లేరు. ఢిల్లీలోని ఒక ఫ్లాట్‌లో మంగళవారం ఆయన విగతజీవిగా కనిపించారు. విషం తాగి ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నీరజ్ మరణ వార్తను ఇండియన్ పారా అథ్లెటిక్స్ కోచ్ ఎస్.సత్యనారాయణ ధ్రువీకరించారు. బుధవారం ఓ వార్తా సంస్థతో సత్యనారాయణ మాట్లాడారు. నీరజ్ మరణవార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని, క్రీడాకారులెవరూ ఎలాంటి అఘాయిత్యాలకూ పాల్పడవద్దని ఆయన కోరారు. నీరజ్ ఏషియన్ గేమ్స్ ఛాంపియన్ మాత్రమే కాకుండా మంచి అథ్లెట్ అని ఆయన కొనియాడారు. నీరజ్ మరణం క్రీడా లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కాగా.. నీరజ్ మృతదేహానికి బుధవారం ఢిల్లీలోని జీటీబీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నారు. ఆయన మృతిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 42 ఏళ్ల నీరజ్ యాదవ్ తన ఏడేళ్ల వయసులోనే పోలియో బారిన పడ్డారు. అయినా కూడా ఎంతో కృషితో క్రీడల్లో రాణించారు. అథ్లెటిక్స్‌లో జావెలిన్ త్రో, డిస్కస్ త్రో విభాగాల్లో పోటీపడ్డారు. 2018లో జకార్తాలో జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో, 2022లో హాంగ్‌జౌలో జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో జావెలిన్ త్రోలో బంగారు పతకాలు సాధించారు. హాంగ్‌జౌలో డిస్కస్ త్రోలో స్వర్ణ పతకం గెలిచారు. అంతకుముందు వీల్‌చైర్ టెన్నిస్‌లో 2005 నుంచి 2012 వరకు పాల్గొన్న నీరజ్.. తర్వాత పారా అథ్లెటిక్స్‌లోకి వచ్చారు. పారా అథ్లెటిక్స్‌లోని ఎఫ్55 విభాగంలో (క్రీడాకారులు కూర్చున్న స్థితిలోనే ఆడడం) జావెలిన్, డిస్కస్, షాట్‌పుట్ వంటి పోటీల్లో పాల్గొన్నారు. ఇటీవల ఐచీ నగోయాలో జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో నీరజ్ పాల్గొనలేకపోయారు. డోపింగ్ నిషేధం వల్ల ఆ పోటీల్లో పాల్గొనే అవకాశం ఆయనకు దక్కలేదు. దీంతో ఆయన తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది.

నిషేధం వల్ల ఆ పోటీల్లో పాల్గొనే అవకాశం ఆయనకు దక్కలేదు. దీంతో ఆయన తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. 2023 అక్టోబర్‌లో బెంగళూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) కేంద్రంలో నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నిర్వహించిన పరీక్షల్లో నీరజ్ శాంపిల్‌లో స్టానోజోలోల్ అనే నిషేధిత అనాబాలిక్ స్టెరాయిడ్ ఉన్నట్లు తేలింది. దీంతో అదే ఏడాది నవంబర్‌లో ఆయనపై డోపింగ్ నిబంధనల ఉల్లంఘనల ఆరోపణలు నమోదయ్యాయి. దీంతో ఆయనపై 2024లో తాత్కాలిక నిషేధం విధించారు. ఈ కేసు భారత పతకాల పట్టికపైనా ప్రభావం చూపింది. హాంగ్‌జౌ ఆసియా పారా గేమ్స్‌లో భారత్ సాధించిన రెండు బంగారు పతకాలను రద్దు చేయడంతో దేశం మొత్తం పతకాల సంఖ్య 111 నుంచి 108కి తగ్గింది. బంగారు పతకాల సంఖ్య కూడా 29 నుంచి 27కి పడిపోయింది. దీంతో పతకాల పట్టికలో భారత్ ఐదో స్థానం నుంచి ఆరో స్థానానికి పడిపోయింది.



# తాజా ర్యాంకింగ్‌లో అభిషేక్‌దే అగ్రతాంబూలం

ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత యువ ఓపెనర్, వెల్లింగ్టన్ వీరుడు అభిషేక్ శర్మ మళ్లీ ప్రపంచ నంబర్ 1 ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లోనే 113 పరుగులతో అభిషేక్.. స్టేడియాన్ని షేక్ చేసిన సంగతి తెలిసిందే. ఆ అద్భుతమైన ప్రదర్శన తర్వాత తాజాగా మరోసారి అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 897 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. పాకిస్థాన్ టీ20 కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్ 883



పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. మరోవైపు టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ 866 పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయాడు. గాయం కారణంగా కిషన్ ఒక్క మ్యాచ్‌నే ఆడి ఒక్క పరుగు మాత్రమే చేశాడు. ఈ ప్రభావంతో అతడి ర్యాంక్ మూడో స్థానానికి పడిపోయింది. అలాగే, భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అయిదు స్థానాలు కోల్పోయి 758 పాయింట్లతో 9వ స్థానానికి పరిమితమయ్యాడు. టీమిండియ ఇతర ప్లేయర్లు కూడా ఈసారి ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానాలను సాధించారు. భారత వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ ఆరు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ హిట్టర్ ఫిన్ అలెన్ 25వ స్థానంలో నిలిచాడు. ఇక బౌలింగ్ విభాగంలోనూ భారత్ తరఫున పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని 15వ స్థానాన్ని దక్కించుకున్నాడు. కివీస్ కెప్టెన్ మిచెల్ శాంటర్న్ 7వ స్థానానికి చేరుకున్నాడు. మొత్తంగా వెల్లింగ్టన్ వీరుడు అభిషేక్ శర్మ మరోసారి ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలవడంపై క్రికెట్ ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# దీపావళి బరిలో 'ఆదర్శ కుటుంబం'




విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందిన తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం'. చాలా కాలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న పూర్తి స్థాయి చిత్రం కావడంతో సినీ ప్రేమికుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అక్టోబర్ 30న దీపావళి కానుకగా ఈ సినిమా థియేటర్లలోకి రానుండగా, తాజాగా టికెట్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. మరోవైపు సినిమా రన్‌టైమ్‌ను మేకర్స్ అధికారికంగా లాక్ చేశారు. ఈ చిత్ర నిడివి 149 నిమిషాలు, అంటే సరిగ్గా 2 గంటల 29 నిమిషాలుగా ఖరారైంది. సినిమాను రెండున్నర గంటల లోపే పరిమితం చేయడం సరైన నిర్ణయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పాజిటివ్ టాక్ వస్తే థియేటర్లలో షోల సంఖ్యను పెంచేందుకు ఈ క్రిస్ప్ రన్‌టైమ్ ఎంతగానో దోహదపడుతుంది. కామెడీ, భావోద్వేగాలు, థ్రిల్స్, సస్పెన్స్ అంశాలతో ఆద్యంతం వినోదాత్మకంగా ఈ కథ సాగనుంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటించారు. అలాగే నివేదా పేతురాజ్, నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేష్, రాజా ప్రజ్వల్, దేవయాని శర్మ, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో మెరవనున్నారు. ఎస్. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రం అక్టోబర్ 30 నుంచి థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.

# చిరు మెగావర్స్‌లోకి యూనివర్సల్ హీరో?



టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఇప్పుడు పలు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే సినిమాలు కాకుండా మెగాస్టార్ ఓటిటి ఎంట్రీ కూడా ఇవ్వడం ఖాయం అయ్యింది. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో మెగావర్స్ అనే సరికొత్త టాక్ షో మెగాస్టార్ తో చేస్తుండగా ఆల్రెడీ ఓ ఎపిసోడ్ కూడా పూర్తి చేసుకున్నట్టు తెలుస్తుంది. ఇక ఇదిలా ఉండగా మరో క్రేజీ ఎపిసోడ్ కోసం ఇపుడు బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం యూనివర్సల్ హీరో కమల్ హాసన్ ఈ ఎపిసోడ్ లోకి రానున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇది గనుక నిజం అయితే ఇప్పుడు అసలైన గ్రాండియర్ ఈ టాక్ షోకి మొదలవుతుంది అని చెప్పాలి. మెగాస్టార్ రేంజ్ హీరో హోస్ట్ చేస్తున్నపుడు అంతే సమానమైన వ్యక్తులు కూడా ఉంటే ఆడియెన్స్ కి కూడా చూసే ఆసక్తి మరింత పెరుగుతుంది. సో ఈ క్రేజీ రూమర్ పై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# దీపావళి కానుకగా సాయిపల్లవి రామాయణం

బాలీవుడ్‌లో తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' దీపావళి కానుకగా నవంబర్ 5న గ్రాండ్ రిలీజ్ కానుంది. నితేష్ తివారి తెరకెక్కిస్తున్న ఈ ప్రెస్టీజియస్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, యష్, సాయి పల్లవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీత పాత్రలో సాయి పల్లవి, రావణుడిగా యష్ తమ పాత్రలతో మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, ఈ చిత్రాన్ని అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లో స్పెషల్ స్క్రీనింగ్ వేశారు. ఈ స్క్రీనింగ్‌కు రామాయణ చిత్ర యూనిట్ కూడా హాజరైంది. ఇక ఈ స్పెషల్ స్క్రీనింగ్‌లో రామాయణ చిత్ర యూనిట్‌పై ప్రశంసల వర్షం కురిసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సాయి పల్లవి సీత పాత్రలో చేసిన పర్ఫార్మెన్స్‌కు వీక్షకులు మంత్రముగ్ధులైనట్లు తెలుస్తోంది. సినిమా పూర్తయిన వెంటనే సాయి పల్లవి స్టేజీపైకి రావడంతో అక్కడున్న వారంతా సీతా మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వరల్ అవుతున్నాయి. ఇలా సీత పాత్రలో సాయి పల్లవిపై తొలుత ట్రోలింగ్స్ రావడం.. ఆపై ఇప్పుడు ఇలా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు వస్తుండటంతో ఆమె ఈ సినిమాలో ఎలాంటి పర్ఫార్మెన్స్ ఇచ్చిందో అర్థం చేసుకోవచ్చు. నమిత్ మల్హోత్రా నిర్మించిన ఈ ప్రెస్టీజియస్ చిత్రం అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు.






# అర్నబ్ బాధిత కుటుంబాలకు బాసట

## విశ్వక్ సేనుడి యూనిట్ నిర్ణయంపై వెల్లువెత్తుతున్న ప్రశంసలు

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ స్వీయ దర్శకత్వంలో కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్ట్', ఈ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, చిత్ర యూనిట్ ఒక బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో 'అర్ణబ్' తుఫాన్ సృష్టిస్తున్న నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై విశ్వక్ సేన్ ఒక వీడియో ద్వారా తన స్పందనను పంచుకున్నారు. "కల్ట్ సినిమాకు సంబంధించి ఎలాంటి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించడం లేదు. ప్రస్తుతం ఏపీలో అర్ణబ్ తుఫాన్ ఎలాంటి విలయం సృష్టిస్తోందో మనందరికీ తెలుసు. ఇలాంటి కష్టకాలంలో మనమంతా తుఫాన్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలబడాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఈవెంట్స్ నిర్వహించడం ఏమాత్రం సమంజసం కాదని మేము భావించాం. అందుకే ఈవెంట్‌ను రద్దు చేశాం. కేవలం రేపు అధికారిక ప్రెస్ మీట్ పెట్టి రిలీజ్ ట్రైలర్‌ను లాంచ్ చేస్తాం. తుఫాన్ బాధితులకు మనమంతా సంఘీభావం తెలపాలి" అని విశ్వక్ సేన్ తెలిపారు. తారక్ సినిమాస్, వన్మయి క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటించగా.. తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, కార్తికేయ, అనిరుధ్ భాస్కర్, ఈజీ, యజ్ఞ తుర్లపాటి, కబీర్ భారతీయ, విశాక్ నాయర్, చేపురి వివేక్ ముఖ్య పాత్రలు పోషించారు. కేజీఎఫ్, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది.

ప్రమోషన్ల కంటే ప్రజల కష్టాలకే ప్రాధాన్యమిస్తూ విశ్వక్ సేన్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# 'తులాభారం'తో మాస్ రాజా రవితేజ వేసవి కానుక!




మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని, మళ్లీ తన కెరీర్‌ను గ్రాండ్‌గా ట్రాక్‌లోకి తీసుకొచ్చాడు. ఆ విజయం తర్వాత రవితేజ తన నెక్స్ట్ ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. ఈ క్రమంలోనే టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో 'తులాభారం' అనే వైవిధ్యమైన చిత్రాన్ని ఇటీవల ఒక ఆసక్తికరమైన వీడియో ద్వారా అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నేడు హైదరాబాద్‌లో ప్రారంభం కాగా, రవితేజ మొదటి రోజే సెట్స్‌లో అడుగుపెట్టాడు. 2027 వేసవి కానుకగా 'తులాభారం' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. లక్ష్మణ్, శ్రీని రావు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ప్రియాంక మోహన్, అనశ్వర రాజన్, తరుణ్ భాస్కర్, జేడీ చక్రవర్తి, అనిల్ కరేళ్ల, రవి ఆంటోని కీలక పాత్రల్లో నటిస్తున్నారు.వివేక్ సాగర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఇక 'తులాభారం' షూటింగ్ పూర్తయ్యేలోపే రవితేజ తన నెక్స్ట్ ప్రాజెక్టును అనౌన్స్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు.